మొదటి పేజి తరువాయి

## నల్లపురెడ్డిపల్లెలో పర్యటించిన మాజీ సీఎం జగన్

ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా, ఇటీవల జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అధికార టీడీపీ నేతలు అరాచకాలకు పాల్పడ్డారంటూ పలువురు గ్రామస్థులు ఆయన వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఓటర్లపై కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. "ఓటర్ల స్వేచ్ఛను హరించిన చంద్రబాబు" అంటూ ప్లకార్డులు ప్రదర్శించి తమ నిరసనను తెలిపారు. గ్రామస్థులు చెప్పిన విషయాలపై జగన్ స్పందిస్తూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించే ధైర్యం తెలుగుదేశం పార్టీకి లేదు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశాన్ని కూడా ఇవ్వకుండా అడ్డుకున్నారు. పోలీసుల సాయంతో దౌర్జన్యాలు చేశారు" అని జగన్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలతో ప్రజలను మోసం చేశారని కూడా ఆయన విమర్శించారు.

## పాకిస్థాన్‌కు మద్దతిచ్చినందుకు భారత్ మమ్మల్ని అడ్డుకుంటోంది

ఇటీవల చైనాలోని టియాంజిన్‌లో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియేవ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది సైనిక ఘర్షణలో భారత్‌పై పాకిస్థాన్ విజయం సాధించిందని, ఇందుకు ఇస్లామాబాద్‌కు అభినందనలు అని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ వేదికలపై న్యూఢిల్లీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా, పాకిస్థాన్‌తో తమ సోదరభావానికే తొలి ప్రాధాన్యత ఇస్తామని అలియేవ్ స్పష్టం చేసినట్టు టర్కీకి చెందిన 'డైలీ సబా' పత్రిక వెల్లడించింది. ఎస్సీఓలో అజర్‌బైజాన్ సభ్యత్వ దరఖాస్తును భారత్ మరోసారి నిరోధించిందని 'ఏన్యూజెడ్' అనే స్థానిక టీవీ ఛానల్ ఆరోపించింది. బహుపాక్షిక దౌత్య సూత్రాలను భారత్ ఉల్లంఘిస్తోందని విమర్శించింది. పాకిస్థాన్‌తో తమకు రాజకీయ, సాంస్కృతిక, వ్యూహాత్మక సంబంధాలు ఉన్నాయని, ఇరు దేశాల మధ్య వాణిజ్య, ఆర్థిక సహకారాన్ని మరింత విస్తరిస్తామని అలియేవ్ తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన విషయం తెలిసిందే. ఆ సమయంలో అజర్‌బైజాన్ బహిరంగంగా పాకిస్థాన్‌కు మద్దతు ప్రకటించింది. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ అప్పట్లో ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవలి కాలంలో పాకిస్థాన్‌తో రక్షణ, వాణిజ్యం, ప్రాంతీయ భద్రత వంటి రంగాల్లో అజర్‌బైజాన్ సహకారాన్ని గణనీయంగా పెంచుకుంది.

## వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం... రానున్న 24 గంటల్లో మరింత బలపడే అవకాశం

దీని కారణంగా సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, తీరం వెంబడి గాలుల తీవ్రత కూడా పెరగవచ్చని తెలిపారు. ఈ అల్పపీడనం ప్రభావంతో ఇవాళ ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం నుంచి ఏలూరు జిల్లా వరకు పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని అధికారులు వెల్లడించారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కురిసే సూచనలున్నాయి. రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడవచ్చని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో అధికారులు మత్స్యకారులకు ప్రత్యేక హెచ్చరికలు జారీ చేశారు. సముద్రం అల్లకల్లోలంగా ఉండే ప్రమాదం ఉన్నందున ఎవరూ వేటకు వెళ్లవద్దని స్పష్టం చేశారు. అదేవిధంగా, నదులు, వాగుల సమీపంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండి, సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

## పవన్ కల్యాణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన విజయసాయిరెడ్డి

శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆయనకు ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకప్పుడు రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్న ఇరువురు నేతల మధ్య ఈ రకమైన అభినందనలు చోటుచేసుకోవడం సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చకు దారితీసింది. మంగళవారం పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా విజయసాయి రెడ్డి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు మంచి ఆరోగ్యంతో, దేశానికి సేవ చేసే శక్తితో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తన పోస్టులో పేర్కొన్నారు. ఈ మేరకు చ%ఎదీణ్ఖుఝుఅఖుశ్రీఝుఅ% అనే హ్యాష్‌ట్యాగ్‌ను కూడా జత చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విజయసాయి వైసీపీకి గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. రాజ్యసభ సభ్యత్వాన్ని కూడా ఆయన వదులుకున్నారు. తాను ఏ రాజకీయ పార్టీలో చేరబోనని విజయసాయి చెప్పినప్పటికీ, భవిష్యత్తులో ఆయన ఏం చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పుడు పవన్ కు విషెస్ తెలపడం ద్వారా మరోసారి ఆయన తన రాజకీయ భవితవ్యంపై చర్చకు అవకాశం ఇచ్చారు.

## రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

తనపై నమోదైన ఈ కేసును పూర్తిగా కొట్టివేయాలని కోరుతూ ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, కింది కోర్టులో విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావడం నుంచి ఆయనకు మినహాయింపు ఇచ్చింది. ఈ వ్యవహారంపై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగేశ్వరరావును హైకోర్టు ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను వచ్చే నెల, అనగా అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి నాదెండ్ల బర్త్‌డే విషెస్

అమరావతి : జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదినం (సెప్టెంబరు 2) సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన అగ్రనేత నాదెండ్ల మనోహర్ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం నాడు ఎక్స్ వేదికగా ఓ ప్రత్యేక పోస్ట్ చేశారు. పవన్ కల్యాణ్ నాయకత్వ లక్షణాలను, సమాజం పట్ల ఆయనకున్న బాధ్యతను నాదెండ్ల మనోహర్ తన సందేశంలో కొనియాడారు. పవన్ కల్యాణ్‌ను ప్రజల పట్ల అమితమైన ప్రేమ, సమాజంపై అచంచలమైన బాధ్యత కలిగిన నాయకుడిగా నాదెండ్ల అభివర్ణించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, కొత్త తరం యువత ఆకాంక్షలను నెరవేర్చి వారికి ఉజ్వల భవిష్యత్తును అందించాలనే తపనతో ఆయన నిరంతరం పనిచేస్తారని ప్రశంసించారు. అటువంటి గొప్ప నాయకుడికి మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. సమాజానికి మరింత సేవ చేసే శక్తిని, సంపూర్ణ ఆయురారోగ్యాలను పవన్ కల్యాణ్‌కు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు నాదెండ్ల మనోహర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## అల్పపీడనం ఎఫెక్ట్..తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలకు అవకాశం ఉందని తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గ నిర్దేశం చేశారు ప్రఖర్ జైన్. గోదావరి స్వల్పంగా తగ్గుముఖం పట్టిందని.. ధవళేశ్వరం వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 10.78 లక్షల క్యూసెక్కులు చేరుకుందని వెల్లడించారు. ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది ప్రవాహం 3.42 లక్షల క్యూసెక్కులు ఉందని.. పూర్తి స్థాయిలో వరద తగ్గే వరకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రఖర్ జైన్ సూచించారు.

### తెలంగాణలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు..

అల్పపీడన ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఇవాళ(మంగళవారం), రేపు(బుధవారం) రెండు రోజుల పాటు వర్షాలు పడతాయని తెలిపారు. అలాగే మరికొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశం ఉందని వివరించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఇవాళ(మంగళవారం) భద్రాద్రి కొత్తగూడెం, హన్మకొండ, జగిత్యాల, భూపాలపల్లి, కరీంనగర్, ఖమ్మం, మహబూబాబాద్, ములుగుతో పాటు పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

## ప్రపంచమంతా ఆర్థిక మందగమనం ఉన్నా భారత్ 7.8 శాతం వృద్ధిరేటు

దిల్లీలో యశోభూమిలో సెమీకాన్ సదస్సును ప్రారంభించిన ప్రధాని మోదీ

భారత్?లో తయారయ్యే చిన్న చిప్?లను ప్రపంచ వ్యాప్తంగా భారీ మార్పును తీసుకొచ్చే రోజులు అతి త్వరలోనే రానున్నాయని ప్రధాని మోదీ అన్నారు. సెమి కండక్టర్ రంగాన్ని ఆలస్యంగా ప్రారభించిన భారత్?ను, ఏ దేశం ఆపలేకపోతుందని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత్? మాత్రం స్థిరంగా వృద్ధి రేటు సాధించిందని చెప్పారు. అందుకు అందుకు ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక ఫలితాలే నిదర్శనంగా నిలుస్తున్నాయని అన్నారు. దిల్లీలో సెమికాన్-ఇండియా సదస్సును ప్రారంభించిన తర్వాత ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు. 'సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడం సంతోషకరం. భారత్ ఆవిష్కరణలు, యువ శక్తి కూడా సదస్సులో ఉంది. ప్రపంచ దేశాలకు భారత్‌పై నమ్మకం పెరిగింది. పోటీ పెరిగిన తరుణంలోనూ భారత్‌కు ఆదరణ తగ్గలేదు. సెమీ కండక్టర్ల రంగంలో ప్రపంచ దేశాలు భారత్‌తో కలిసి వస్తున్నాయి. ఆత్మనిర్భర్ భారత్ యాత్రలో దేశానికి కీలక భాగస్వాములున్నారు. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో భారత్ జీడీపీ గణనీయ వృద్ధి సాధించింది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మందగమనం ఉన్నా, భారత్ పురోభివృద్ధి సాధిస్తోంది. ఆర్థిక మందగమనంలోనూ భారత్ 7.8 శాతం వృద్ధిరేటు సాధించింది. అన్ని రంగాల్లోనూ భారత్ గణనీయ పురోభివృద్ధి సాధిస్తోంది. భారత్ త్వరితగతిన సరికొత్త శిఖరాలు అధిరోహిస్తోంది. మేం పెట్టుబడుదారులను స్వాగతించడానికి సిద్ధంగా ఉన్నాం.

# రూ.2 కోట్ల వ్యయంతో 136 పాఠశాలలకు నాణ్యమైన భోజనం

మొదటి పేజి తరువాయి

ఆవరణలో పూర్తి సౌరశక్తితో పనిచేసే 'సెంట్రలైజ్డ్ అడ్వాన్స్‌డ్ స్మార్ట్ కిచెన్'ను రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఆధునిక వంటశాల ద్వారా వేలాది మంది విద్యార్థులకు పరిశుభ్రమైన, రుచికరమైన, పౌష్టికాహారాన్ని అందించే బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా సీకే దిన్నెతో పాటు కమలాపురం, జమ్మలమడుగు నియోజకవర్గాల్లో రెండేసి చొప్పున, కడపలో ఒకటి... మొత్తం ఐదు స్మార్ట్ కిచెన్‌లను మంత్రి లోకేశ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కింద ఈ ఐదు వంటశాలల ద్వారా 136 పాఠశాలలకు చెందిన 10,332 మంది విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించనున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన 13 వాహనాల ద్వారా ఆహారాన్ని పాఠశాలలకు సరఫరా చేస్తారు. ఈ వాహనాలను, వంట కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆర్వో ప్లాంట్‌ను కూడా మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. న్యూట్రిషనిస్ట్ పర్యవేక్షణలో, అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో, ఆర్వో నీటిని మాత్రమే ఉపయోగిస్తూ ఇక్కడ వంట చేస్తారు. ప్రభుత్వ మెనూ ప్రకారం రుచి, శుచితో కూడిన భోజనాన్ని నిర్దేశిత సమయానికి అందిస్తామని సిబ్బంది మంత్రికి వివరించారు.

### రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తాం: మంత్రి లోకేశ్

ఈ కార్యక్రమం పనితీరును సమీక్షించిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అమలుచేసే ఆలోచన ఉందని మంత్రి లోకేశ్ స్పష్టం



చేశారు. "సీకే దిన్నె స్మార్ట్ కిచెన్ ఒక పైలట్ ప్రాజెక్ట్. దీని పనితీరును నిశితంగా పరిశీలిస్తాం. తల్లిదండ్రుల నుంచి కూడా ఫీడ్‌బ్యాక్ తీసుకుని, అవసరమైన మార్పులు చేసి మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతాం. ఈ ఏడాది డిసెంబర్ నాటికి కడప జిల్లాలోని 11 మండలాల్లో 33 స్మార్ట్ కిచెన్‌లను ఏర్పాటు చేసి, 1,24,689 మంది విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు. అనంతరం స్మార్ట్ కిచెన్‌ను సందర్శించిన ఆయన, వంటకు ఉపయోగిస్తున్న సరుకుల నాణ్యతను, తయారీ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.

### విద్యార్థులతో ముఖాముఖి... ఈసారి నాకూ పరీక్షే!

అనంతరం మంత్రి లోకేశ్ పదో తరగతి క్లాస్ రూంను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. గత ఏడాది కాలంగా విద్యావ్యవస్థలో తెచ్చిన సంస్కరణలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సెమిస్టర్ విధానంలో పాఠ్యపుస్తకాలు ఇవ్వడం వల్ల పుస్తకాల మోత బరువు తగ్గిందని విద్యార్థినులు సంతోషం వ్యక్తం చేశారు. సన్నబియ్యంతో భోజనం పెట్టడం వల్ల అన్నం చాలా రుచిగా ఉంటోందని క్లాస్ లీడర్ జాస్మిన్ చెప్పింది. ఈ సందర్భంగా పాఠశాలకు కంప్యూటర్ ల్యాబ్, కొత్త బెంచీలు కావాలని, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచాలని విద్యార్థులు కోరగా, త్వరలోనే వాటిని ఏర్పాటు చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. కొత్తగా ఇచ్చిన యూనిఫాంలు, బ్యాగుల నాణ్యత బాగుందని, అయితే బ్యాగుల సైజు కొంచెం పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థిని తాను గీసిన లోకేశ్ ముఖచిత్రాన్ని ఆయనకు బహూకరించింది. విద్యార్థులను ఉద్దేశించి లోకేశ్ మాట్లాడుతూ, "డిసెంబర్ నాటికి సిలబస్ పూర్తవుతుంది. మీరంతా కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి. ఈసారి పరీక్ష మీకు మాత్రమే కాదు, నాకు కూడా. విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తును అందించడమే మా ప్రభుత్వ ధ్యేయం" అని అన్నారు. తరగతి గదులను పరిశీలిస్తున్న సమయంలో గంగిరెడ్డి గణేశ్ రెడ్డి అనే విద్యార్థి నోట్‌బుక్‌లోని చేతిరాతను చూసి ముగ్ధుడైన లోకేశ్, ఆ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణితో సమావేశమైన మంత్రి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు సూచనలు కోరారు. ఉపాధ్యాయులపై పీటీఎం మినహా మరే ఇతర అదనపు భారాన్ని మోపడం లేదని, విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకుని నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. అక్కడికక్కడే పాఠశాలలో ఆర్వో తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను మంత్రి లోకేశ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ వెంట జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, ఎమ్మెల్యేలు చైతన్య రెడ్డి, మాధవీరెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన నా తల్లిని రాజకీయాల్లోకి లాగారు

మొదటి పేజి తరువాయి

ఆర్జేడీ పాలనలో మహిళలు ఇబ్బందులకు గురయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నీచమనస్తత్వం మరోసారి బయటపడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం బిహార్ రాజ్య జీవికనిధి శాఖ సహాయ సంఘ్ లిమిటెడ్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం, బిహార్? స్వయం సహాయక సంఘాల మహిళలతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ మాట్లాడారు. "అమ్మే మన ప్రపంచం, ఆత్మగౌరవం. అలాంటి సంప్రదాయం కలిగిన బిహార్‌లో కొన్ని రోజులక్రితం ఘటనను నేను కానీ బిహార్ ప్రజలు కానీ దేశ ప్రజలు కానీ ఊహించలేదు. బిహార్‌లోని ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమికి చెందినవారు నా తల్లిని దూషించారు. ఆ దూషణలతో కేవలం నా తల్లిని మాత్రమే కాదు దేశంలోని తల్లులు, సోదరీమణులు, కుమార్తెలను అవమానించారు. ఆ మాటలు విని మీ అందరికీ చాలా బాధ కలిగిందని నాకు తెలుసు. నా మనసులో ఎంత బాధ ఉందో, బిహార్ ప్రజలకు కూడా అంతే బాధ ఉంది. అందువల్ల మీ అందరి ముందు నా బాధ చెప్పుకుంటున్నాను. మీ ఆశీర్వాదంతో ఆ బాధ నుంచి బయటపడగలను."

**నరేంద్రమోదీ, ప్రధానమంత్రి**

### 'వారంతా గోల్డెన్ స్పూన్‌తో పుట్టారు'

రాజ కుటుంబాల్లో పుట్టిన యువరాజులు పేద తల్లి బాధలు, ఆమె కుమారుడు చేసే పోరాటాలను అర్థం చేసుకోలేరంటూ రాహుల్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌ను ఉద్దేశిస్తూ మోదీ విమర్శించారు. వారంతా గోల్డెన్ స్పూన్‌తో పుట్టారని, బిహార్‌లో అధికారం తమ కుటుంబాలకే దక్కాలనే స్వార్థంతో ఉన్నారని ఆరోపించారు. కానీ, ప్రజలు ఈ పేద తల్లి కుమారుడిని ఆశీర్వదించి, ప్రధానిని చేశారని గుర్తు చేశారు. దీన్ని నామ్‌దార్లు జీర్ణించుకోలేకపోతున్నారని మోదీ దుయ్యబట్టారు.

"పేద, గిరిజన కుటుంబం నుంచి వచ్చిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కూడా కాంగ్రెస్? ఆగౌరవపరిచింది. మహిళలపై విద్వేషం చిమ్మే ఈ రాజకీయాలనకు అంతం పలకాలి. అసలు మనం ఎలాంటి బాష మాట్లాడుతున్నాం? అమ్మలపై ఇలాంటి వ్యాఖ్యలు చేసేవారిని భారత్ ఎప్పుడూ క్షమించదు. ఆర్జేడీ, కాంగ్రెస్? ఈ వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలి. దివంగత మాతృమూర్తి హీరాబెన్ మోదీ తనను, తోబుట్టువులను పెంచేందుకు ఎంతో కష్టపడ్డారని ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు. 'అమ్మ అనారోగ్యంతో ఉండేది. అయినా మమ్మల్ని పెంచేందుకు పనిచేస్తూనే ఉండేది. మాకు దుస్తులు కొనేందుకు ప్రతి పైసా ఆదా చేసేది. మన దేశంలో అలాంటి తల్లులు కోట్లాది మంది ఉన్నారు. దేవతల కంటే తల్లి స్థానం చాలా గొప్పది"



నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

కాగా, ఇటీవల బిహార్‌లో కాంగ్రెస్ నిర్వహించిన ఓ సభలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధానమంత్రి మోదీ, ఆయన తల్లిని దూషిస్తూ వ్యాఖ్యలు చేశారని బీజేపీ ఆరోపించింది. దీనికి సంబంధించి పార్టీ నేతలు పట్నాలోని కొత్వాలి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఓ వ్యక్తిని కూడా అరెస్టు చేశారు. మరోవైపు ఈ వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పందిస్తూ దీనిపై రాహుల్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# అమరావతి పనులు వేగవంతం.. రాజధాని ప్రాజెక్టులకు ఎస్పీవీ ఏర్పాటు

మొదటి పేజి తరువాయి

నిమిత్తం స్పెషల్ పర్పస్ వెహికల్ దోహద పడుతుంది. అయితే ఎస్పీవీ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ సిటీ తరహాలోనే హెల్త్ సిటీ కూడా అమరావతిలో ఏర్పాటు కానుందని.. దాని పరిధిలో బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారు. ప్రజారోగ్య సేవల నిమిత్తం బయో డిజైన్ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉండేందుకు ఏడు దేశాలకు చెందిన నిపుణులు, సంస్థలు సిద్ధంగా ఉన్నాయని సీఎం తెలిపారు. ఎస్పీవీ పరిధిలోని ప్రాజెక్టుల డిజైన్, రెవెన్యూ జనరేషన్ మొదలు నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించనున్నట్టు అధికారులు సీఎంకు వివరించారు.

### ఫ్రీ బస్సు స్కీం ఎఫెక్ట్: రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్

### గవర్నమెంట్ కాంప్లెక్స్ కు మౌలిక సదుపాయాలపై ఫోకస్

అమరావతిలో ప్రభుత్వ భవనాల సముదాయం కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించిన టెండర్ కు సీఆర్డీఏ అథార్టీ ఆమోదించింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ భవనాలకు అనుసంధానంగా రోడ్లు, ఫుట్ పాత్ ల నిర్మాణానికి సంబంధించిన పనులు ఇకపై మొదలు కానున్నాయి. దీంట్లో భాగంగా 53.68 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. రోడ్ల నిర్మాణమే కాకుండా... ఏడేళ్లపాటు రోడ్ల నిర్వహణ బాధ్యతను కూడా టెండర్ దక్కించుకున్న సంస్థే చేపట్టేలా నిబంధనలు పెట్టినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇక రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ కు సం బంధించిన నోటిఫికేషన్ జారీకి అథార్టీ ఆమోదించింది. డిజైన్లను ఆమోదించే సందర్భంలో జాగ్రత్తలు తీసుకోవాలని.. అమరావతి నగరం మొత్తంగా ఆకర్షణీయంగా కన్పించేలా ఉండాలని చంద్రబాబు సూచించారు. ప్రతి కట్టడమూ ప్రజలను ఆకర్షించేలా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీఆర్డీఏ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులతో కార్యాకలాపాలు పెరిగాయని అధికారులు చెప్పగా... ఈ మేరకు అవసరమైన సిబ్బందిని డిప్యుటేషన్, ఆన్ డ్యూటీ విధానంలో నియమించుకునేందుకు సీఎం అనుమతిచ్చారు.

పవన్ ఒక ప్రభంజనం.. మాట ప్రకంపనం: మంత్రి దుర్గేశ్ ప్రశంసలు

కన్వెన్షన్ సెంటర్లకు భూములు

రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం కొన్ని ప్రముఖ హోటళ్లు ముందుకు వచ్చాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాజధాని పరిధిలో ఇప్పటికే కొన్ని ప్రముఖ హోటళ్లకు భూములు కేటాయించామని.. వాటికి అనుబంధంగా కొందరు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నారని... అయితే అందుకు భూములు ఇవ్వాలని ప్రతిపాదించాయని చెప్పారు. నిర్మాణాలు ప్రపంచ ప్రమాణాలకు ధీటుగా ఉండాలని సూచిస్తూ... ముందుకొచ్చిన సంస్థలకు కన్వెన్షన్ సెంటర్ల నిమిత్తం భూములు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. మాస్టర్ ప్లాన్ అవసరాలకు అనుగుణంగా ఏమైనా భూ సేకరణ చేపట్టాలంటే రైతులతో మాట్లాడి ఆ ప్రక్రియ చేపట్టనున్నట్టు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. రైతులతో మాట్లాడి... వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ప్రక్రియను చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అధికారులు ఇచ్చారు. కృష్ణా నదిలోని ద్వీపాలను అభివృద్ధి చేసి టూరిజాన్ని ఆకర్షించేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, మున్సిపల్, సీఆర్డీఏ, ఏడీసీ సహా వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెన్షన్

మొదటి పేజి తరువాయి

టి. రవీందర్?రావు పేరిట ప్రకటన విడుదల చేసింది. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్?ఎస్?కి నష్టం కలిగించేలా ఉన్నాయని, అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోందని లేఖలో పేర్కొన్నారు. కవితను పార్టీ నుంచి సస్పెండ్? చేస్తూ అధినేత కేసీఆర్? నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. మండలి సభ్యత్వంపై ప్రకటన : రేపు మధ్యాహ్నం 12 గంటలకు కవిత మీడియా సమావేశం నిర్వహించనున్నారు. శాసనమండలి సభ్యత్వాన్ని వదులుకునే యోచనలో ఆమె ఉన్నట్లు తెలుస్తోంది. మండలి సభ్యత్వంపై కవిత రేపు నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది. పార్టీ కంటే ఎవరూ పెద్ద కాదు : ఈ ఘటనపై బీఆర్ఎస్ నేతలు స్పందించారు. కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, కవిత పనుల వల్ల పార్టీకి నష్టం జరుగుతోందని గుర్తించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద తెలిపారు. కన్నబిడ్డ కంటే కష్టంలో పార్టీకి అండగా ఉన్నవారే ముఖ్యమని చాటారని, పార్టీ కంటే ఎవరూ పెద్ద కాదన్న విషయం స్పష్టమైందని పేర్కొన్నారు. కుటుంబ కలహాలు సృష్టించడం కాంగ్రెస్‌కు అలవాటు : పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకే కవితపై చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. 60 లక్షల పార్టీ కార్యకర్తల మనోభావాల మేరకు నిర్ణయమని, పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కన్నబిడ్డకంటే పార్టీ శ్రేయస్సే ముఖ్యమని కేసీఆర్ తెలియజేశారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఉచ్చులో పడి ఆ పార్టీ చెప్పినట్లు కవిత నడుచుకుంటున్నారని, ప్రాంతీయపార్టీల్లో కుటుంబ కలహాలు సృష్టించడం కాంగ్రెస్‌కు అలవాటని ఆరోపించారు. హరీశ్?రావు, సంతోష్?కుమార్?లపై కవిత ఆరోపణలు : కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో సోమవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత స్పందించారు. ఎవరి వల్ల, ఎందుకోసం మాజీ సీఎం కేసీఆర్?కు అవినీతి మరక అంటిందో గుర్తించాలని ఆమె సూచించారు. కాళేశ్వరం విషయంలో ఐదేళ్లు ఇరిగేషన్? మంత్రిగా ఉన్న హరీశ్?రావు పాత్ర లేదా అంటూ ఆమె ప్రశ్నించారు. అలాగే మాజీ ఎంపీ సంతోష్? కుమార్, హరీశ్?రావు, మేఘా ఇంజినీరింగ్? వల్లే కేసీఆర్?కు చెడ్డపేరు వచ్చిందని ఆమె తీవ్రస్థాయిలో ఆరోపించారు. కేసీఆర్? జనం



కోసం పని చేస్తే వాళ్లు సొంత ఆస్తులు పెంపు కోసం పని చేశారని ఆమె మండిపడ్డారు. హరీశ్?రావు, సంతోష్? తనపై ఎన్నోసార్లు కుట్రలు చేశారని కవిత ఆరోపించారు. హరీశ్?రావు, సంతోష్? వెనుక సీఎం రేవంత్? రెడ్డి ఉండి అంతా నడిపిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏమిటీ? లేకపోతే ఏంటీ? కేసీఆర్? దాకా వచ్చాక పార్టీ ఉంటే ఏంటి? పోతే ఏంటీ? అని ఆమె ప్రశ్నించారు. ఇది తన తండ్రి పరువుకు సంబంధించిన విషయం అని అన్నారు. తన లేఖ బయటకు వచ్చినా తాను ఎవరి పేర్లు బయటపెట్టలేదని స్పష్టంగా చెప్పారు. తెలంగాణ జాగృతికి అంకురార్పణ : తెలంగాణ కళలు, సంస్కృతిపై జరుగుతున్న అన్యాయాన్ని ఎదురించడం, స్వాభిమానాన్ని చాటడమే లక్ష్యంగా తెలంగాణ జాగృతి సంస్థను 2006లో కవిత ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరుగుతున్న ప్రజా ఉద్యమం నుంచి ప్రేరణ పొంది ఈ సంస్థను నెలకొల్పారు. దశాబ్దంపాటు తెలంగాణతోపాటు, ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఉమ్మడిరాష్ట్రంలో బతుకమ్మ పండుగ నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు విడుదల చేసేందుకు కృషి చేశారు. కోటిలింగాల గుడి పరిరక్షణలో : కవిత ఒకప్పుడు శాతవాహనుల రాజధానిగా వెలుగొందిన కోటిలింగాలతోపాటు అక్కడి ఆలయ పరిరక్షణకు పాటుపడ్డారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణంతో కోటిలింగాలు ముంపునకు గురయ్యే ప్రమాదం తలెత్తడంతో కోటి లింగాలను రక్షించేందుకు ఉద్యమాన్ని నిర్వహించారు. దీంతో గోదావరి నదికి అడ్డుగా ప్రభుత్వం ప్రొటెక్షన్వాల న్ను నిర్మించింది. స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ : కవిత భారత్ సౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ రాష్ట్ర చీఫ్ కమిషనర్గా 2015లో తొలిసారి ఎన్నికయ్యారు. దేశంలోనే ఈ హోదా పొందిన అత్యంత పిన్న వయస్కురాలిగా, యావత్ భారత్లోనే రెండో మహిళగా రికార్డు నెలకొల్పారు. ఆ తర్వాత 2021 ఏప్రిల్ 2న రెండోసారి ప్రధాన కమిషనర్గా ఎన్నికయ్యారు. మహిళా ఉద్యమ దివిటీ : చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలన్న ఉద్యమం మరుగనపడ్డ దశలో కల్వకుంట్ల కవిత మరోసారి ఊపిరులూదారు. ఢిల్లీ వేదికగా ఉద్యమాన్ని తీవ్రతరం చేశారు. 18 పార్టీలతో ఢిల్లీలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం, దేశంలోని వర్సిటీలు, కాలేజీల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు, చర్చలు నిర్వహించడం, ఆ తర్వాత విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, ఆలోచనలపరుల చేత పోస్టుకార్డులు రాయించడం, ఢిల్లీలో నిరాహారదీక్ష చేపట్టడం ద్వారా కేంద్ర ప్రభుత్వంలో కదలిక తెచ్చారు. నిజామాబాద్ నుంచి 2014లో అప్పటి టీఆర్ఎస్ ఎంపీగా గెలిచి, పార్లమెంటులో ఎస్టిమేట్స్ కమిటీ, వాణిజ్యంపై స్టాండింగ్ కమిటీ, కన్సల్టేటివ్ కమిటీల్లో సభ్యురాలిగా పని చేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ పై ఓడిపోయారు. 2020 అక్టోబరులో జరిగిన తెలంగాణ శాసనమండలి ఎన్నికల్లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో పోటీ చేసి 672 ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్సీగా గెలిచారు.

# ఇండియాలో రిచెస్ట్ స్టేట్స్ ఇవే టాప్ 3లో నిలిచి షాకిచ్చిన ఆ రాష్ట్రం



భారతదేశం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండడంలో రాష్ట్రాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నేపథ్యంలో కొన్ని రాష్ట్రాలు ఆర్థికంగా బలంగా ఉంటే మరికొన్ని రాష్ట్రాలు బలహీనమైన ఆర్థిక వ్యవస్థను కలిగి ఉన్నాయి. జనాభాతో పాటుగా ఆర్థిక రంగాల్లోనూ కొన్ని రాష్ట్రాలు ఇతర రాష్ట్రాలకు సవాలు విసురుతున్నాయి. మరి అవేంటో ఒకసారి తెలుసుకుందాం. భారతదేశం, ప్రపంచంలోని ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలు జాతీయ ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా సహకరిస్తున్నాయి. 2023-24 గణాంకాల ప్రకారం, స్థూల రాష్ట్ర ఉత్పత్తి (జీఎస్డీపీ) మరియు తలసరి ఆదాయం ఆధారంగా భారతదేశంలోని మొదటి మూడు సంపన్న రాష్ట్రాలు మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లు.

మహారాష్ట్ర: ఆర్థిక రాజధాని

మహారాష్ట్ర రాష్ట్రం దేశ జీడీపీకి 13.3% సహకారం అందిస్తూ భారతదేశంలో అత్యంత సంపన్న రాష్ట్రంగా నిలిచింది. దీని తలసరి ఆదాయం జాతీయ సగటు కంటే 150.7% ఎక్కువ. దేశ ఆర్థిక రాజధాని ముంబై ఈ రాష్ట్రంలో ఉంది. బాలీవుడ్ సినిమా పరిశ్రమ, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ వంటి ప్రధాన ఆర్థిక సంస్థలు, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా గ్రూప్ వంటి పారిశ్రామిక దిగ్గజాలు మహారాష్ట్ర ఆర్థిక బలానికి ఊతం ఇస్తున్నాయి. ముంబైలో 90 మంది బిలియనీర్లు నివసిస్తున్నారు.

తమిళనాడు: పారిశ్రామిక శక్తి

తమిళనాడు దేశ జీడీపీకి 8.9% సహకారం అందిస్తూ రెండవ స్థానంలో ఉంది. దీని తలసరి ఆదాయం జాతీయ సగటు కంటే 171.1% ఎక్కువగా ఉంది. ఆటోమొబైల్, టెక్స్టైల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాలలో బలమైన పునాదితో తమిళనాడు ఆర్థిక వ్యవస్థ గణనీయంగా వృద్ధి చెందుతోంది. చెన్నై, ఈ రాష్ట్ర రాజధాని, ఐటీ మరియు తయారీ కేంద్రంగా ప్రసిద్ధి చెందింది.

ఉత్తరప్రదేశ్: బహుముఖ ఆర్థిక వ్యవస్థ

ఉత్తరప్రదేశ్ దేశ జీడీపీకి 8.4% సహకరిస్తూ మూడవ స్థానంలో నిలిచింది. దీని తలసరి ఆదాయం జాతీయ సగటులో 50.8% ఉంది. వ్యవసాయం, తయారీ, సేవల రంగాలలో ఈ రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధిస్తోంది. ఈ మూడు రాష్ట్రాలు భారత ఆర్థిక వ్యవస్థకు బలమైన స్తంభాలుగా నిలుస్తూ, దేశ సంపద సృష్టిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ రాష్ట్రాల విజయం వెనుక బలమైన పారిశ్రామిక నిర్మాణం, వ్యాపార సౌలభ్యం, నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఉన్నాయి.

**ఇవే కారణాలు..**

మహారాష్ట్రజి

జీఎస్డీపీ సహకారం: దేశ జీడీపీలో 13.3%

తలసరి ఆదాయం: జాతీయ సగటు కంటే 150.7%

ప్రధాన రంగాలు: ఆర్థిక సేవలు, సినిమా (బాలీవుడ్), తయారీ, ఐటీ

**విశేషాలు:** ముంబై, దేశ ఆర్థిక రాజధాని, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లతో పాటు రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా గ్రూప్ వంటి పారిశ్రామిక దిగ్గజాలకు నిలయం. ముంబైలో 90 మంది బిలియనీర్లు ఉన్నారు.

తమిళనాడుజి

జీఎస్డీపీ సహకారం: దేశ జీడీపీలో 8.9%

తలసరి ఆదాయం: జాతీయ సగటు కంటే 171.1%

ప్రధాన రంగాలు: ఆటోమొబైల్, టెక్స్టైల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ

విశేషాలు: చెన్నై ఐటీ మరియు తయారీ కేంద్రంగా ప్రసిద్ధి చెందింది. రాష్ట్రం బలమైన పారిశ్రామిక పునాదితో వేగంగా వృద్ధి చెందుతోంది.

ఉత్తరప్రదేశ్

జీఎస్డీపీ సహకారం: దేశ జీడీపీలో 8.4%

తలసరి ఆదాయం: జాతీయ సగటులో 50.8%

ప్రధాన రంగాలు: వ్యవసాయం, తయారీ, సేవలు

విశేషాలు: జనాభా పరంగా దేశంలోనే అతిపెద్ద రాష్ట్రం అయిన ఉత్తరప్రదేశ్, విభిన్న ఆర్థిక కార్యకలాపాల ద్వారా జాతీయ ఆర్థిక వ్యవస్థకు సహకరిస్తోంది.

# నాడు కోవిడ్-19 నేడు ట్రంప్ సుంకాలు సంక్షోభాలే భారత్‌కు కొత్త అవకాశాలు




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ వాణిజ్యంలో కొత్త అలజడిని సృష్టించారు. చైనాతో సహా వివిధ దేశాలపై దిగుమతి సుంకాలను భారీగా పెంచడం ద్వారా ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తున్నారు. ఈ ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్టాక్ మార్కెట్లు భారీ కుదుపునకు గురయ్యాయి. రక్తమోడేలా నష్టాలబాట పట్టాయి. దీంతో తాత్కాలికంగా తన నిర్ణయంపై 90 రోజుల 'స్టే' విధించుకున్న ట్రంప్ చైనాపై మాత్రం వెనుకడుగు వేయలేదు. దీనర్థం ప్రతి సంక్షోభంలో ఒక గొప్ప అవకాశం దాగుంటుంది అని. ప్రఖ్యాత శాస్త్రవేత్త అల్బర్ట్ ఐన్‌స్టీన్ చెప్పిన సూక్తిగా ప్రపంచవ్యాప్తంగా ఈ మాట ప్రసిద్ధి చెందింది. దీన్ని ఆచరణలో నిజం చేసి చూపిస్తోంది నేటి నవ భారతదేశం. సాధారణంగా ఏదైనా సంక్షోభం తలెత్తిందంటే చాలు.. వ్యవస్థలు, దేశాలు కుదేలైపోతుంటాయి. కానీ భారత్ మాత్రం సంక్షోభాల నుంచి సరికొత్త అవకాశాలను సృష్టించుకుని పైకి ఎదుగుతోంది. ఇందుకు ఉదాహరణ కోవిడ్-19 సంక్షోభమే. కరోనా మహమ్మారి చైనా నుంచి విస్తరించి యావత్ ప్రపంచాన్ని చుట్టేసి ఉక్కిరిబిక్కిరి చేసిన సమయానికి భారత్ సర్జికల్ మాస్కులు, గ్లౌజులు సహా అనేక మెడికల్ పరికరాల కోసం దిగుమతులపైనే ఆధారపడాల్సిన స్థితిలో ఉంది. కానీ అతికొద్ది కాలంలోనే భారత్ స్వయంసమృద్ధిని సాధించడంతో పాటు ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది. ఆ తర్వాత యావత్ ప్రపంచానికే కోవిడ్-19 వ్యాక్సిన్లు అందజేసిన విషయం అందరికీ తెలిసిందే. ఆ తర్వాత కూడా ఉక్రెయిన్-రష్యా యుద్ధం రూపంలో మరో సంక్షోభం తలెత్తినప్పుడు.. ప్రపంచం రెండుగా చీలిపోయింది. అయితే ఆ వర్గం లేదంటే ఈ వర్గం అన్నట్టుగా మిగతా దేశాలన్నీ వ్యవహరిస్తే.. భారత్ మాత్రం ధైర్యంగా తటస్థ వైఖరిని అవలంబించింది. అంతేకాదు.. రష్యాను ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశంతో ఆ దేశ ఉత్పత్తులపై నాటూ దేశాలు ఆంక్షలు పెట్టినప్పుడు.. రష్యా చమురును అతి తక్కువ ధరలకు కొనుగోలు చేసి భారత్ తన అవసరాలు తీర్చుకుంది. గత పదేళ్లకాలంలో ఇలాంటి విజయగాథలు ఎన్నో కనిపిస్తాయి. అయితే ఇప్పుడు తాజాగా మరో సంక్షోభం తలెత్తింది. అది అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వివిధ దేశాలపై విధించిన సుంకాల రూపంలో ఎదురైంది. అయితే.. 90రోజులు సుంకాలకు బ్రేక్ వేసినా.. ముమ్మందు ఈ సంక్షోభాన్ని భారత్ ఎలా ఎదుర్కోబోతుంది అన్నదే ఇప్పుడు అసలు ప్రశ్న.

**అమెరికా సుంకాలు: భారత్‌కు సంక్షోభమా, వరమా?**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ వాణిజ్యంలో కొత్త అలజడిని సృష్టించారు. చైనాతో సహా వివిధ దేశాలపై దిగుమతి సుంకాలను భారీగా పెంచడం ద్వారా ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తున్నారు. ఈ ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్టాక్ మార్కెట్లు భారీ కుదుపునకు గురయ్యాయి. రక్తమోడేలా నష్టాలబాట పట్టాయి. దీంతో తాత్కాలికంగా తన నిర్ణయంపై 90 రోజుల 'స్టే' విధించుకున్న ట్రంప్ చైనాపై మాత్రం వెనుకడుగు వేయలేదు. ఆ దేశంపై మొదట ప్రకటించిన 54% సుంకాన్ని ఏకంగా 125%కి పెంచినట్లు ప్రకటించారు. ఇతర దేశాలపై 90 రోజుల విరామంతో 10% బేస్‌లైన్ సుంకాన్ని కొనసాగించారు. ఈ పరిణామాలు భారత్‌కు సవాళ్లను, అవకాశాలను రెండింటినీ తెచ్చిపెడుతున్నాయి. కోవిడ్-19 సంక్షోభ సమయంలో భారత్ తనను తాను ఉత్పత్తి కేంద్రంగా మలచుకున్న విధానంతో పోల్చితే, ఈ సుంకాలు భారత్‌కు ఎలాంటి ఫలితాలను ఇస్తాయో విశ్లేషిద్దాం.

కోవిడ్-19 సంక్షోభం %జం% అమెరికా సుంకాలు: సారూప్యతలు, వ్యత్యాసాలు

2020లో కోవిడ్-19 మహమ్మారి సరఫరా గొలుసులను ఛిన్నాభిన్నం చేసినప్పుడు, చైనాపై ఆధారపడిన అనేక అంతర్జాతీయ సంస్థలు ప్రత్యామ్నాయ గమ్యస్థానాల కోసం చూశాయి. భారత్ ఈ సంక్షోభాన్ని వరంగా మలచుకుంది. "మేక్ ఇన్ ఇండియా" మరియు "ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్" (%భూ×%) పథకాల ద్వారా ఎలక్ట్రానిక్స్, ఫార్మా, టెక్స్‌టైల్స్ వంటి రంగాల్లో ఉత్పత్తిని పెంచింది. ఫాక్స్‌కాన్, శామ్‌సంగ్ వంటి సంస్థలు చైనా నుంచి భారత్‌కు తమ యూనిట్లను తరలించాయి. దీని ఫలితంగా, 2023 నాటికి భారత్ మొబైల్ ఫోన్ ఎగుమతులు %వి%20 బిలియన్లకు చేరాయి, ఐఫోన్ తయారీలో 25% వాటాను లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పుడు, అమెరికా సుంకాలు కూడా చైనాపై ఒత్తిడిని పెంచుతున్నాయి. 125% సుంకాలతో చైనా ఉత్పత్తులు అమెరికా మార్కెట్‌లో ఖరీదైనవిగా మారాయి. దీంతో సంస్థలు భారత్, వియాత్నాం వైపు చూస్తున్నాయి. కోవిడ్ సమయంలో సరఫరా సమస్యలు వస్తు రవాణాపై ప్రభావం చూపితే, ఇప్పుడు సుంకాలు ఆర్థిక ఒత్తిడి ద్వారా అదే ఫలితాన్ని సాధిస్తున్నాయి. అయితే, కోవిడ్ సంక్షోభం ఒక అత్యవసర పరిస్థితి కాగా, సుంకాలు ఒక దీర్ఘకాల వాణిజ్య విధానం. ఇది భారత్‌కు స్థిరమైన ప్రయోజనాలను అందించే అవకాశం ఉంది. అలాగని సవాళ్లు కూడా లేకపోలేదు.

**భారత్‌పై ప్రభావం %-% ప్రయోజనాలు**

తయారీ కేంద్రంగా అవకాశం: చైనాపై 125% సుంకాలు, వియాత్నాంపై 46%, బంగ్లాదేశ్‌పై 37% సుంకాలతో భారత్ (26%) సాపేక్షంగా తక్కువ సుంకాలతో ఆకర్షణీయంగా కనిపిస్తోంది. టెక్స్‌టైల్స్, ఎలక్ట్రానిక్స్, మెషినరీ రంగాల్లో భారత్ ఎగుమతులు పెరిగే అవకాశం ఉంది. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ ప్రకారం, చైనా, తైవాన్ నుంచి సప్లై చైన్ తెగిపోయి, భారత్‌కు లబ్ధి చేకూర్చే అవకాశం ఉంది.

**ఎగుమతి పోటీతత్వం:** అమెరికా మార్కెట్‌లో చైనా ఉత్పత్తులు ఖరీదైనవిగా మారడంతో, భారత టెక్స్‌టైల్స్, ఫార్మా ఉత్పత్తులు పోటీపడే అవకాశం పెరుగుతుంది. కోవిడ్ సమయంలో ఫార్మా ఎగుమతులు పెరిగినట్లే, ఇప్పుడు కూడా ఈ రంగం లబ్ధి పొందవచ్చు.

**ఆర్థిక వృద్ధి:** ఎగుమతులు పెరిగితే, భారత్ జీడీపీలో సానుకూల మార్పు కనిపిస్తుంది. కోవిడ్ తర్వాత డిజిటల్ ఎకానమీ %వి%1 ట్రిలియన్ వృద్ధికి దోహదపడినట్లే, సుంకాలు కూడా "ఆత్మనిర్భర్ భారత్" లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడవచ్చు.

**సవాళ్లుజి**

సుంకాల భారం: భారత్‌పై 26% సుంకాలు ఐటీ, ఫార్మా, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను ప్రభావితం చేయనున్నాయి. కోవిడ్ సమయంలో డిమాండ్ తగ్గినప్పుడు ఎగుమతులు పడిపోయినట్లే, ఇప్పుడు ఖర్చు పెరగడం వల్ల చిన్న, మధ్య తరహా సంస్థలు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంది.

మౌలిక సదుపాయాల లోపం: కోవిడ్ సమయంలో లాజిస్టిక్స్ సమస్యలు ఉత్పత్తిని ఆలస్యం చేశాయి. ఇప్పుడు కూడా రవాణా, తయారీ సామర్థ్యాలు మెరుగుపడకపోతే, పెట్టుబడులు వియాత్నాం వైపు మళ్లే ప్రమాదం ఉంది.

ప్రతీకార ఒత్తిడి: అమెరికా తరహాలో భారత్ కూడా ప్రతీకార సుంకాలు విధిస్తే.. ఎగుమతులపై ప్రభావం పడుతుంది. అయితే భారత్ మాత్రం అమెరికాతో సత్సంబంధాలు కొనసాగిస్తూ సుంకాల భారాన్ని తగ్గించే ప్రయత్నాలు చేస్తోంది.

**చైనాకు ప్రత్యామ్నాయ శక్తిగా భారత్**

చైనాకు పూర్తి ప్రత్యామ్నాయంగా భారత్ ఎదగాలంటే, కోవిడ్ సమయంలో వేగంగా చేసినట్లు విధాన సంస్కరణలు, మౌలిక వసతుల అభివృద్ధి అవసరం. చైనా దశాబ్దాలుగా నిర్మించిన సరఫరా గొలుసు స్థాయిని సాధించడం స్వల్పకాలంలో కష్టం. అయితే, 125% సుంకాలు చైనాను బలహీనపరుస్తున్నందున, భారత్ తక్కువ సాంకేతికత కలిగిన తయారీ రంగాల్లో (టెక్స్‌టైల్స్, ఫర్నిచర్) ఆకర్షణీయ గమ్యస్థానంగా మారవచ్చు. కోవిడ్ సమయంలో ఫార్మా రంగంలో చైనాకు ప్రత్యామ్నాయంగా ఎదిగినట్లే, ఇప్పుడు ఇంకా అనేక ఇతర రంగాల్లో ఈ అవకాశం ఉంది. కోవిడ్-19 సంక్షోభం ఒక అత్యవసర పరిస్థితిని సృష్టించి, భారత్‌ను తాత్కాలిక ఉత్పత్తి కేంద్రంగా మార్చగలిగింది. అమెరికా సుంకాలు మాత్రం దీర్ఘకాల వాణిజ్య ఒత్తిడిని తెచ్చిపెడుతున్నాయి, ఇది భారత్‌కు సవాళ్లతో పాటు స్థిరమైన అవకాశాలను అందిస్తోంది. ఈ సంక్షోభాన్ని వరంగా మలచుకోవాలంటే, కోవిడ్ సమయంలో వేగవంతమైన చర్యల్లాగే, ఇప్పుడు లాజిస్టిక్స్ మెరుగుదల, సంస్కరణలపై దృష్టి అవసరం. చైనాకు ప్రత్యామ్నాయంగా ఎదగడం సాధ్యమే, కానీ దీనికి దీర్ఘకాల వ్యూహం, అంతర్జాతీయ సహకారం కీలకం. 90 రోజుల విరామం భారత్‌కు సన్నద్ధమయ్యే అవకాశాన్ని ఇస్తుంది. ఇది సద్వినియోగం చేసుకుంటే, భారత్ ప్రపంచ వాణిజ్యంలో కొత్త శక్తిగా అవతరించవచ్చు.

## ఔషధాలపై సుంకాలు.. ఫార్మా ఉత్పత్తులనూ వదలని డొనాల్డ్ ట్రంప్!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫార్మా ఉత్పత్తులను వదలడం లేదు. ఇప్పటికే పలు ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలను విధించిన ఆయన..త్వరలో ఔషధాలపై టారిఫ్‌లను విధించబోతున్నట్టు సంకేతాలిచ్చారు. ఎంతమేర విధించేదానిపై స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. ఈ దెబ్బకు దేశీయ ఫార్మా కంపెనీల షేర్లు కుప్పకూలాయి. మరోవైపు, విదేశాల్లో ఉన్న ప్లాంట్లను అమెరికాకు తరలిస్తే ఆయా కంపెనీలకు రాయితీలు ఇచ్చే విషయాన్ని ఆలోచిస్తున్నట్టు అక్కడి ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు. ఈ నిర్ణయంతో అత్యధికంగా ఔషధాలను ఎగుమతి చేస్తున్న భారత్‌పై ప్రతికూల ప్రభావం చూపనున్నది. 2024లో భారత్ నుంచి అమెరికాకు 12.73 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు ఎగుమతి అయ్యాయి. అమెరికా హెల్త్‌కేర్ విభాగంలో కీలక పాత్ర పోషిస్తున్న దేశీయ ఫార్మా సంస్థలకు ఇది ఎదురుదెబ్బలాంటిదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఎగుమతులతో అమెరికా హెల్త్‌కేర్ రంగం భారీ స్థాయిలో లాభపడుతున్నదని, 2022లో 219 బిలియన్ డాలర్ల మేర లబ్దిపొందింది. 2013 నుంచి 2022 మధ్యకాలంలో అమెరికా ఆర్థిక వ్యవస్థకు 1.3 ట్రిలియన్ డాలర్ల మేర లబ్దిపొందింది. వచ్చే ఐదేండ్లలో జనరిక్ ఔషధాలతో ఆయ దేశానికి 1.3 ట్రిలియన్ డాలర్ల మేర ఆదాకానున్నదని పేర్కొంది.

**రాష్ట్ర ఫార్మా సంస్థలకు దెబ్బ**

రాష్ట్రానికి చెందిన ఫార్మా సంస్థలకు ఇది చేదువార్త. అమెరికా ఎగుమతులపై అత్యధికంగా ఆధారపడివున్న రాష్ట్ర ఫార్మా సంస్థలకు ట్రంప్ నిర్ణయం షాక్‌నకు గురి చేసింది. అమెరికాకు ఎగుమతవుతున్న దేశీయ ఫార్మా ఉత్పత్తుల్లో తెలంగాణ వాటా 28.16 శాతంగా ఉండటమే ఇందుకు కారణం. ప్రస్తుతం తెలంగాణ నుంచి వ్యాక్సిన్లు, ఫార్మాస్యూటికల్ ఔషధాలు 150 దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. 2023-24లో ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ నుంచి రూ.36,893 కోట్ల విలువైన ఔషధాలు ఎగుమతి అయ్యాయి. మొత్తం దేశీయ ఎగుమతుల్లో రూ.1,16,182 కోట్ల ఎగుమతుల్లో వీటి వాటా 32 శాతంగా ఉన్నది. ఔషధాల దిగుమతులపై భారీ సుంకాలను విధించే ప్రణాళికలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పునరుద్ఘాటించడంతో ఫార్మా సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయని మోతీలాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ సిద్ధార్థ తెలిపారు. దీంతో బ్లూ జెట్ హెల్త్‌కేర్ షేరు అత్యధికంగా 10 శాతం నష్టపోగా..మార్ఫిన్స్ ఫార్మా షేరు 6.69 శాతం, వొకార్డ్ 5.14 శాతం, గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ 4.35 శాతం, అరబిందో ఫార్మా 3.54 శాతం చొప్పున పతనం చెందాయి. వీటితోపాటు లుపిన్ 3.09 శాతం, గ్లాండ్ ఫార్మా 2.27 శాతం, సన్ ఫార్మా 2.18 శాతం, డాక్టర్ రెడ్డీస్ 1.20 శాతం నష్టపోయాయి.

## ట్రంప్ బెదిరింపులకు తలొగ్గని చైనా అమెరికాపై 125 శాతం సుంకాలు ప్రకటించిన డ్రాగన్



అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతోంది. రెండు దేశాలూ పోటాపోటీగా ఒకరిపై ఒకరు సుంకాలు విధించుకుంటున్నాయి. డ్రాగన్‌పై అమెరికా 145 శాతం ప్రతీకార సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఇక ట్రంప్ బెదిరింపులకు చైనా సైతం ఏమాత్రం వెనకడుగు వేయట్లేదు. అగ్రరాజ్యంపై ప్రతీకార సుంకాలతో దాడి చేస్తోంది. గతంలో అమెరికా దిగుమతులపై సుంకాలు 84 శాతానికి పెంచిన డ్రాగన్.. ఇప్పుడు మరింత పెంచింది. అమెరికాపై 125 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది.

**చైనాపై బాదుడే బాదుడు..**

గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకాన్ని విధించింది. ఇటీవల పెంచిన పన్నుతో ఇది 54 శాతానికి చేరుకున్నది. దీనిపై డ్రాగన్ దీటుగా స్పందించింది. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది. దీనిపై ఆగ్రహించిన ట్రంప్ టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గాలంటూ డ్రాగన్‌కు వార్నింగ్ ఇచ్చారు. మరో 50 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో టారిఫ్‌లు 104 శాతానికి చేరాయి. అయినా చైనా వెనక్కి తగ్గలేదు. అమెరికాపై 84 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించింది. ట్రంప్ హెచ్చరికలను చైనా పెడచెవిన పెట్టడంతో మళ్లీ అదనపు సుంకాల పోటు తప్పలేదు. చైనా నిర్ణయంతో ట్రంప్ బుధవారం మరో 21 శాతం బాదారు. దీంతో చైనాపై ప్రతీకార సుంకాలు 125 శాతానికి చేరింది. ఇక ఫెంటానిల్ అక్రమ రవాణాలో చైనా పాత్ర ఉందన్న ఆరోపణలకుగాను ప్రత్యేకంగా 20 శాతం సుంకాలు విధించడంతో మొత్తం టారిఫ్‌లు 145 శాతానికి చేరింది. మొత్తానికి ఈ పరస్పర సుంకాలతో ఇరు దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం మరింత పెరిగినైట్టెంది.

**బెదిరింపులు, ఒత్తిళ్లు పనిచేయవ్**

మరోవైపు అమెరికా సుంకాల యుద్ధమే చేయాలనుకుంటే.. తుదివరకూ తామూ పోరాడతామని చైనా స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అమెరికా చర్చలకు రావాలంటే తమ తలుపులు తెరిచే ఉంటాయని వెల్లడించింది. తాము ఘర్షణకు ప్రయత్నించబోమని, ఎలాంటి ఒత్తిడిని ఎదుర్కోవడానికైనా వెనుకాడబోమని స్పష్టం చేసింది. 'చైనా వైఖరి స్పష్టంగా, స్థిరంగా ఉంది. కవ్వింపు చర్యలకు భయపడం. అమెరికా మాట్లాడాలనుకుంటే.. మా తలుపులు తెరిచే ఉంటాయి. కానీ పరస్పర గౌరవం, సమానత్వం ఆధారంగా సంభాషణ జరగాలి. చైనాతో డీల్ చేయాలంటే.. ఒత్తిడి, బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ వంటివి పనిచేయవు' అని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి హి యోంగ్కియాన్ అన్నారు.

## టారిఫ్‌లపై ట్రంప్ వెనుకడుగుకు.. బాండ్ మార్కెట్లే కారణమా?



టారిఫ్‌లపై ట్రంప్ వెనుకడుగు వేయడానికి బాండ్ మార్కెట్లే కారణమా? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. అమెరికా ట్రెజరీ బాండ్లకు డిమాండ్ తగ్గి ఇన్వెస్టర్లు వాటిని కొనడానికి బదులుగా అమ్మకాలకు దిగుతుండటాన్ని గమనించా మని ట్రంప్ చెప్పారు. వ్యాపారులు, పార్టీ నేతలు తాత్కాలికంగా టారిఫ్‌లను వాయిదా వేయాలని కోరినట్టు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలోనే టారిఫ్‌ల వాయిదా. కాగా, టారిఫ్‌ల వాయిదాతో బుధవారం అమెరికా ప్రభుత్వ బాండ్ల రేట్లు 3.9 శాతం నుంచి 4.5 శాతానికి పెరిగాయి. బాండ్లకు డిమాండ్ తగ్గితే అమెరికాకు నిధుల సమీకరణ కష్టతరమవుతుంది. ప్రభుత్వ ఖర్చుల నిర్వహణకూ ఇబ్బందే. ఇది చివరకు మాంద్యానికి దారితీయవచ్చు.

**అంతర్జాతీయ మద్దతు కోసం చైనా**

ప్రతీకార సుంకాల నుంచి చైనాకు మినహాయింపునివ్వకపోవడంతో అమెరికాతో వాణిజ్య యుద్ధం మొదలైనైట్టెంది. చైనాపై అమెరికా టారిఫ్‌లు 145 శాతానికి పెరిగితే.. అమెరికాపైనా చైనా దీటుగానే స్పందిస్తు న్నది. అగ్రరాజ్యానికి వ్యతిరేకంగా అంతర్జాతీయ స్థాయిలో మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నది. అధిక సుంకాల ముప్పు ఉన్న యూరోపియన్ యూనియన్ సభ్య దేశాలతో సంప్రదింపులు చేస్తున్నది. అలాగే ఆగ్నేయాసియా దేశాల ప్రభుత్వాలతోనూ చర్చలకు సిద్ధమవుతున్నది. అయితే చైనాతో సత్సంబంధాలు లేకపోవడంతో భారత్, ఆస్ట్రేలియాలు ఈ అంశంపై దూరంగా ఉంటున్నాయి. టారిఫ్‌ల ప్రభావం లేని రష్యా, మరికొన్ని దేశాలూ ఇంతే. దీంతో చైనా ప్రయత్నాలు ఏ మేరకు ఫలిస్తాయో వేచిచూడాల్సిందే.

**చిన్న వ్యాపారులకు కష్టాలు**

అమెరికా-చైనా ట్రేడ్‌వార్ నేపథ్యంలో చిన్న వ్యాపారులకు పెద్ద దెబ్బే తగులుతున్నది. ముఖ్యంగా అమెరికాలో చిరు వ్యాపారులపై ఈ ప్రభావం భారీగానే ఉండనున్నది. మునుపు చైనా నుంచి దిగుమతి చేసుకున్న వస్తూత్పత్తులకు 26,000 డాలర్లు చెల్లిస్తే.. ఇప్పుడు వాటికే 3.5 లక్షల డాలర్లు చెల్లించాల్సి వస్తున్నది మరి. ఈ నేపథ్యంలోనే తన కంపెనీ మూతబడే పరిస్థితి వచ్చిందని, నిలువ నీడకూడా లేకుండాపోయేలా ఉందని ఓ అమెరికన్ వ్యాపారి కన్నీటి పర్యంతమయ్యారు.

## పసిడి పరుగో.. పరుగు.. మళ్లీ పెరిగిన బంగారం ధరలు

రూ.3 వేల వరకు పెరిగిన తులం ధర

రూ.93,380కి చేరిన పది గ్రాముల విలువ



బంగారం ధరలు మళ్లీ భగ్గుమన్నాయి. గత కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన పుత్తడి ధరలు గురువారం భారీగా పెరిగాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాల విధింపుపై వెనక్కి తగ్గడంతోపాటు చైనాపై ప్రతీకార సుంకాలను 145 శాతానికి పెంచుతూ తీసుకున్న నిర్ణయం మదుపరుల్లో ఆందోళన పెంచిందని, ఫలితంగా తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో వీటి ధరలు రికార్డు స్థాయిలో ఎగబాకాయి. గురువారం ఒకేరోజు దేశీయంగా పదిగ్రాముల బంగారం ధర రూ.3 వేల వరకు ఎగబాకింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పుత్తడి ధర రూ.2,940 ఎగబాకి రూ.93,530కి చేరుకున్నది. అటు ముంబైలోనూ రూ.2,940 అధికమై రూ.93, 380 పలికింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ తులం పుత్తడి ధర రూ.93,380కి చేరుకున్నది.

**వెండిది అదే దారి**

బంగారంతోపాటు వెండి ధరలు భారీగా పెరిగాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో ముంబైలో కిలో వెండి ఏకంగా రూ.2 వేలు పుంజుకొని రూ.95 వేలకు చేరుకున్నది. అలాగే హైదరాబాద్‌లో రూ.5 వేలు అధికమైన కిలో వెండి రూ.1.07 లక్షలుగా నమోదైంది. మరోవైపు, అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర ఒక్క శాతం ఎగబాకి 3,116 డాలర్లకు చేరుకోగా, వెండి 30.96 డాలర్లుగా ఉన్నది.

## తెలుగు వారి గుండెల్లో చెరిగిపోని జ్ఞాపకం,సంక్షేమ పథకాల్లో చెరగని సంతకం డాక్టర్ వైయస్ఆర్ 16వ వర్ధంతి సందర్భంగా నివాళులు





అక్షర విజేత రావులపాలెం: డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలంలో పేదల గుండెల్లో తలదాల్చిన నాయకుడు, ప్రజా సంక్షేమానికి మరోపేరుగా నిలిచిన దివంగత నేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద విగ్రహానికి గోపాలపురం సెంటర్లో గల విగ్రహానికి, ఈతకోట సెంటర్లో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య సేవలు, విద్య, పథకాల రూపంలో ఆయన ఇచ్చిన హామీలు కోట్లాదిమంది జీవితాలను మార్చాయి. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్య, రైతు సంక్షేమం, జలయజ్ఞం వంటి విధానాలు ఏ కీర్తిపతాకంలా నిలిచాయి. ఆయన నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి బాటలో అడుగుపెట్టింది. వారు మన మధ్య లేకపోయినా%శా% వారి ఆశయాలు, మార్గదర్శనం ఎప్పటికీ మనతో ఉంటాయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరుపురాని మహనీయునికి ఘన నివాళి..

**వైయస్సార్ చిత్రపటానికి ఘన నివాళి అర్పించిన 3వ డివిజన్ వైసీపీ ఇంచార్జ్ అక్కల రెడ్డి నారాయణరెడ్డి**



అక్షరవిజేత,నెల్లూరు బ్యూరో: పేద ప్రజల యొక్క ఆశాజ్యోతి.. జనహృదయంనేత.. ఆరోగ్యశ్రీ సృష్టికర్త .. దివంగత రెండు తెలుగు రాష్ట్రాలు ముఖ్యమంత్రి ఎదుగూరు సందిటి రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నెల్లూరు మూడవ వైసీపీ డివిజన్ ఇంచార్జ్ అక్కలరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ చరిత్రలో నిలిచిపోయే విధంగా పరిపాలన కొనసాగించారని.. ప్రతి రైతు యొక్క మోహం లో చిరునవ్వును చూసి ఆనందపడిన రోజులు లేకపోలేదని రైతుల కోసం ఎన్నో పథకాలు తెచ్చి.. ప్రతి ఎకరాకు సాగునీరు అందించే దిశగా ఆయన చేపట్టిన జలయజ్ఞాలు అయితేనేమి... రుణమాఫీ ఘంటసాల వంటి అనేక పథకాలు రైతులకు వరంలా మారి అధిక మొత్తంలో ఆర్థిక భరోసానం అందించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి దేనని... 108 వంటి మహోత్తరమైన పథకాలను ప్రవేశపెట్టి ఎంతోమంది ప్రాణాలను నిలబెట్టే సంజీవని వలె ఎంతోమందికి ఉపయోగపడిందని ఎలా చెప్పుకుంటూ పోతే ఫీజు రీయింబర్స్మెంట్ అయితేనేమి.. డ్వాక్రా రుణాలు అయితే నేమి. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల నుండి మధ్యతరగతి వరకు ప్రతి ఒక్కరికి ఆసరాగా ఉపయోగపడే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్క తెలుగు రాష్ట్రాల జన హృదయాల్లో చెరగని ముద్రను నిలుపుకున్నారని అక్కల రెడ్డి నారాయణరెడ్డి అన్నారు.

## పింఛన్లలో కొంత మొత్తాన్ని పొదుపు చేయండి

**లబ్ధిదారులకు కలెక్టర్ నాగరాణి సూచన**



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం): ప్రభుత్వం పెద్ద మొత్తంలో అందజేస్తున్న పింఛన్ లో ఖర్చులకు పోను కొంత భాగాన్ని భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి లబ్ధిదారులకు సూచించారు. తాడేపల్లిగూడెం సవి త్ర పేటలో డి ఆర్ డి ఎ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ఎప్పటిలానే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లను వేకువజామునే ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేసేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేసామన్నారు. జిల్లాలో మొత్తం 2,26,513 మందికి రూ.97.58 కోట్లు ప్రభుత్వం సామాజిక పింఛన్ల పంపిణీకి మంజూరు చేయడం జరిగిందన్నారు. గత కొద్ది నెలలుగా జరుగుచున్న రీ వెరిఫికేషన్ లో భాగంగా ఆరోగ్య పింఛన్లు, దివ్యాంగ పింఛన్లను తొలగించలేదని వెల్లడించారు. తనిఖీలో భాగంగా కొంతమందికి నోటీసులను జారీ చేయడం జరిగిందని, వారు 30 రోజులు లోగా అప్పీల్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లను అంద జేస్తోందని లబ్ధిదారులు ఎంతో కొంత భవిష్యత్తు అవసరాల కోసం మదుపు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, డి ఆర్ డి ఏ పి.డి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, తహసిల్దార్ సునీల్ కుమార్, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులు ఉల్లి రైతులను ఆదుకోవాలి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం): ఉల్లి రైతులను ఆదుకోవడానికి హోల్ సేల్ వ్యాపారస్తులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. తాడేపల్లిగూడెం ఉల్లి మార్కెట్ ను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఉల్లి నాణ్యతను స్వయంగా పరిశీలించి వ్యాపారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులను మానవతా దృక్పథంతో నష్టకాలంలో ఆదుకోవాలని చెప్పారు. సాధ్యమైనంత మంచి ధరకు రైతుల నుంచి ఉల్లిపాయలు కొనుగోలు చేయాలని, రైతులను ఆదుకోవాల్సిన కనీస బాధ్యత వ్యాపారులపై ఉందన్నారు. కర్నూలు, నంద్యాల ఉల్లిపాయలు అకాల వర్షాలు కారణంగా కొంత దెబ్బతిన్నాయని, స్థానిక హోల్ సేల్ వ్యాపారులు గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయాలన్నారు. స్థానిక ప్రజలు సోలాపూర్, మహారాష్ట్ర ఉల్లిపాయలను ఎక్కువగా వాడటం జరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితులు దృష్ట్యా వీటిని కూడా వినియోగించాలని, అలాగే ప్రైవేటు కళాశాలల, పాఠశాలల హాస్టల్స్ వంటకాలలో వినియోగించేలా చూడాలన్నారు. జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని, వసతి గృహాల్లో, ప్రభుత్వ పాఠశాలలో వినియోగించేందుకు సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది అన్నారు. ప్రస్తుతం ఉల్లి పంట కారణంగా ఇబ్బంది పడుతున్న రైతులకు మనమందరం అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంలో ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, మార్కెటింగ్ ఎడి కె.సునీల్ కుమార్, తహశీల్దార్ ఎం.సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి.రామాంజనేయ రాజు, ఉల్లి మార్కెట్ హోల్ సేల్ వ్యాపారస్తులు ఉన్నారు.

## తన కోసం కాకుండా సమాజం కోసం ఆలోచించే వ్యక్తి పవన్ కళ్యాణ్

**అదే బాటలో జనసేన యువజన విభాగం నాయకులు చిట్టెం అవినాష్ పయనిస్తున్నారు**

**జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు**

**బ్యాంక్ కాలనీలోని అప్పర్ ప్రైమరీ మున్సిపల్ పాఠశాలకు అవినాష్ ఆధ్వర్యంలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు పిల్లలకు నోట్ బుక్స్ అందజేత.**

**ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించిన చిల్లపల్లి**

**చిన్నారుల కేరింతల మధ్య ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు**



అక్షర విజేత మంగళగిరి: తన కోసం కాకుండా సమాజ శ్రేయస్సు కోసం నిత్యం పరితపించే వ్యక్తి పవన్ కళ్యాణ్ అని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ (ఏపీ ఎం ఎస్ ఐ డి సి) చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ యువజన విభాగం నాయకులు చిట్టెం అవినాష్ ఆధ్వర్యంలో బ్యాంక్ కాలనీలోని మున్సిపల్ అప్పర్ ప్రైమరీ పాఠశాలకు ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు బహుకరించారు. పిల్లలకు నోట్ బుక్స్, చాక్లెట్లు పంపిణీ చేశారు. చిలపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ నిత్యం సమాజ కితం కోసం పరితపిస్తుంటారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి పవన్ కళ్యాణ్ కీలక భూమిక పోషించారని గుర్తు చేశారు. బ్యాంక్ కాలనీలోని అప్పర్ ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు కోరిన వెంటనే చిట్టెం అవినాష్ పాఠశాలకు ఫర్నిచర్, పిల్లలకు నోట్ బుక్స్ వితరణ చేయటం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ తరహా కార్యక్రమాల ద్వారా చిట్టెం అవినాష్ పవన్ కళ్యాణ్ బాటలో పయనిస్తున్నారని తెలిపారు. పాఠశాలలో పలు సమస్యలను ఉపాధ్యాయులు తనకు వివరించారని, ఐటీ విద్యా శాఖల మంత్రి స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని చిల్లపల్లి హామీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో, సుఖ, సంతోషాలతో జీవించాలని, మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు చెప్పారు. జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ యువజన విభాగం నాయకులు చిట్టెం అవినాష్ మాట్లాడుతూ, చిల్లపల్లి శ్రీనివాసరావు సూచనల మేరకే తాను అప్పర్ ప్రైమరీ పాఠశాలలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. తమకు చేతనైన సాయం అందించడంలో వెనుకాడబోమని అవినాష్ స్పష్టం చేశారు.

చిన్నారుల కేరింతల మధ్య కేక్ కటింగ్

పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, చిన్నారుల చేత చిల్లపల్లి శ్రీనివాసరావు, చిట్టెం అవినాష్ లు కేక్ కట్ చేయించారు. హ్యాపీ బర్త్ డే పవన్ కళ్యాణ్ సార్ అంటూ చిన్నారులు కేరింతల కొడుతూ, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు పాఠశాల ఉపాధ్యాయులు శాలువా కప్పి, పూల బొకే అందజేసి సన్మానించారు. తొలుత పూల వర్షం కురిపించి పాఠశాల చిన్నారులు ఘన స్వాగతం పలికారు.జనసేన పార్టీ మంగళగిరి నగర అధ్యక్షులు మునగపాటి మారుతీ రావు, పద్మశాలియ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వతం మధు, శివాలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు తిరుమలశెట్టి మురళి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంకారావు తదితరులు పాల్గొన్నారు.

## జగం మెచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్

**జనసేన నాయకులు గంజి చిరంజీవి ఆధ్వర్యంలో పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు**

**వేడుకల్లో పాల్గొన్న మంగళగిరి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు గారు**

**జనవాణి కి వచ్చిన ప్రజలకు ఫ్రూట్స్ పంపిణీ చేసిన చిల్లపల్లి శ్రీనివాసరావు గారు, గంజి చిరంజీవి గారు**

**అనంతరం గణపతి నగర్ ఆరోగ్య కేంద్రంలో పేషెంట్లకు ఫ్రూట్స్ మరియు దుప్పట్ల పంపిణి**

**అలాగే యరబాలెం అమ్మ ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఫ్రూట్స్ మరియు అన్నదాన కార్యక్రమం**



అక్షర విజేత మంగళగిరి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం జనవాణి కార్యక్రమంలో జనసేన నాయకులు, మంగళగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ %ు% ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు,పార్టీ సీనియర్ నాయకులు కంకణాల శంకర్ గారు పాల్గొని కేక్ కటింగ్ చేశారు. జనవాణికి వచ్చిన ప్రజలకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు.అలాగే గంజి చిరంజీవి మంగళగిరి టౌన్ గణపతి నగర్ లో ఉన్నటువంటి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పేషెంట్లకు ఫ్రూట్స్ మరియు దుప్పట్లు పంపిణీ చేశారు. తదనంతరం మంగళగిరి రూరల్ ఎర్రబాలెం అమ్మ ఓల్డ్ ఏజ్ హోమ్ లో వృద్ధులకు ఫ్రూట్స్ పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జనసేన నాయకులు గంజి చిరంజీవి మాట్లాడుతూ సినిమా రంగంలో పాత్రలకు ప్రాణం పోస్తూ అభిమానులను భక్తులుగా మల్చుకొన్న పవన్ కళ్యాణ్ 2014లో రాజకీయాల్లోకి అడుగు పెడుతూ పార్టీని స్థాపించి దశాబ్దం పాటు ఎన్నో కష్టాలను అవమానాలను భరించి తన సొంత డబ్బుతో పార్టీని నడుపుతూ 2024 ఎన్నికలలో కూటమినీ ఏర్పరిచి దానిలో కీలకపాత్ర పోషించిన పవన్ కళ్యాణ్ కూటమిలో 21 స్థానాలు జనసేన పార్టీ పోటీ చేయగా నుంచో పెట్టిన అభ్యర్థులను ప్రతి ఒక్కరిని గెలిపించి 100% స్ట్రైక్ రేట్ సాధించి దేశంలో విజయవంతంగా నిలిచారు. ప్రపంచంలోనే గొప్ప ప్రధాన మంత్రులు ఉన్నటువంటి నరేంద్ర మోడీ సైతం పవన్ కళ్యాణ్ వ్యక్తి కాదు అతని ఒక తుఫాన్ అని గర్వంగా ప్రజల అందరి ముందు చెప్పే స్థాయికి ఎదిగిన పవన్ కళ్యాణ్ ఒకవైపు పార్టీని మరొకవైపు తాను తీసుకున్న బాధ్యతలను ఏకధాటిపై నడుపుకుంటూ దేశంలోనే ఎన్నో రాజకీయ పార్టీలకు నిదర్శనంగా నిలిచారు. పవన్ కళ్యాణ్ జీవితాన్ని స్పూర్తిగా తీసుకొని అనుసరిస్తున్న వ్యక్తులు ఎందరో ఉన్నారు. అలాగే మనదేశంలోఎన్నో రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతుంటే ఆ ఎన్నికలకు ముఖ్య అతిథిగా ఆహ్వానించుకొని తన సమయాన్ని మరియుఉపన్యాసాన్ని ఇవ్వమని కోరిన రాజకీయ పార్టీలు పార్టీ అధినేతల ఎందరో. ఇలాంటి పవన్ కళ్యాణ్ ఆశయాలలో ఆయన అడుగుల్లో అడుగులు వేస్తూ ఆయనతో ఉన్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. మరొక్కసారి పవనేశ్వరుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కంకణాల శంకర్ బడే కోమలి వీరిశెట్టి శ్రీనివాసరావు వీరిశెట్టి శివ జ్యోతి బొల్లు నానాజీ నంద్యాల శ్రీనివాసరావు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పవన్ కళ్యాణ్ భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

## మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు..



అక్షర విజేత మంగళగిరి: ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి %ు% జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పుట్టినరోజు వేడుకలను ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావుఅధ్యక్షతన మంగళగిరిలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తొలుత పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికుల సమక్షంలో కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మన ప్రియతమ నేత శ్రీ పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఆలోచించే ప్రజా నాయకుడు అని కొనియాడారు. అటువంటి గొప్ప నాయకుడు పుట్టినరోజును పురస్కరించుకొని మంగళగిరిలో ఈరోజు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మన నాయకుడిని ఆదర్శంగా తీసుకుని, ప్రజాక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, జనసైనికులు అందరూ మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర గౌరవ ఉపముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్, గ్రామీణ – అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి, పర్యావరణ – అటవీ సైన్స్ %ు% టెక్నాలజీ శాఖ మంత్రి, ప్రకృతి ప్రేమికుడు,పర్యావరణ పరిరక్షకుడు, మన అందరి జనహృదయనేత శ్రీ పవన్ కళ్యాణ్ మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలుతెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వతం మధుసూదన్ రావు, జనసేన పార్టీ రాష్ట్ర ఐటీ విభాగం కోఆర్డినేటర్ చవ్వాకుల కోటేష్ బాబు, ఎంటీఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతిరావు, ఎంటీఎంసీ ఉపాధ్యక్షులు సాధు చంద్రశేఖర్, ఎంటీఎంసీ కార్యదర్శి %ు% మంగళగిరి శివాలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు తిరుమలశెట్టి మురళీకృష్ణ, ఎంటీఎంసీ కార్యదర్శి బళ్ళ ఉమామహేశ్వరావు, మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, దుగ్గిరాల మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు అంబటి తిరుపతిరావు, తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి శ్రీధర్, తాడేపల్లి మండల యువజన విభాగం అధ్యక్షులు తిరుమలశెట్టి నరసింహారావు, తాడేపల్లి మండల కార్యదర్శి చాముండేశ్వరి దేవి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు దాసరి శివ నాగేంద్రం, చిట్టెం అవినాష్, తాడేపల్లి పట్టణ 19వ వార్డు అధ్యక్షులు దినేష్ చక్రవర్తి, వివిధ హోదాల్లో ఉన్న జనసేన నాయకులు, కార్యకర్తలు,వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బొలిశెట్టి

**జిల్లా కలెక్టర్ నాగరాణి**



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో)తాడేపల్లిగూడెం) : ఆరోగ్యవంతమైన పట్టణంగా తాడేపల్లిగూడెం ను తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్న అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అభినందించారు. పట్టణంలోని ఉల్లిపాయలు మార్కెట్లో సందర్శించిన ఆమె ఎమ్మెల్యేతో కలిసి పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. కడగట్ల 32 వ వార్డులో నిర్మాణంలో ఉన్న సెమీ ఆసియన్ స్విమ్మింగ్ పూల్, రూ.2 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం, హౌసింగ్ బోర్డ్ లోని ఖాళీ స్థలం రైతు బజార్ ఏర్పాటుకు, గొల్లగూడెం చెరువు స్థలం టౌన్ హాల్ నిర్మాణానికి, శశి కాలేజీ పక్కన స్థలం క్రికెట్ స్టేడియం నిర్మాణానికి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.2 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన వాకింగ్ ట్రాక్, ఆట స్థలమును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదరవాడ నాగరాణి మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ గతంలో వారు చేపట్టిన ప్రాజెక్టులను తిరిగి ఇప్పుడు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. తాడేపల్లిగూడెం పట్టణాన్ని స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దాలని వారి ఆకాంక్షకు జిల్లా యంత్రాంగం సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. స్విమ్మింగ్ పూల్ పూర్తయితే పోటీలను కూడా నిర్వహించడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. పట్టణంలో స్పోర్ట్స్ యాక్టివిటీస్ పెంచడానికి వివిధ దాతల సహకారం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేసుకోవడం సంతోషించదగిన విషయం అన్నారు. ఈ సందర్భంలో తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, ఆర్డీవో ఖతీబ్ కౌసల్ భానో, తహసీల్దార్ ఎం. సునీల్ కుమార్, స్థానిక జనసేన నాయకులు వర్తనపల్లి కాశి ఉన్నారు.

## జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



అక్షర విజేత మంగళగిరి: ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా మంగళగిరి లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద జనసేన నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో ఏపీఎంఎస్ఐడిసి చైర్మన్ %ు% జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని నాయకులతో కలిసి కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వతం మధుసూదన్ రావు, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, ఎంటీఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతిరావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు గంజి చిరంజీవి, కంకణాల శంకర్, ఎంటీఎంసీ కార్యదర్శి %ు% మంగళగిరి శివాలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు తిరుమలశెట్టి మురళీకృష్ణ, ఎంటీఎంసీ కార్యదర్శి బళ్ళ ఉమామహేశ్వరావు, జనసేన యువజన నాయకులు చిట్టెం అవినాష్, తాడేపల్లి పట్టణ 19 వార్డు ఉపాధ్యక్షులు వీరిశెట్టి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వీరిశెట్టి జ్యోతి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మంగళగిరి నియోజకవర్గంలో ప్రభుత్వ శాఖల అధికారుల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించరూ...!

**రాష్ట్ర విద్య ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్**

**ఎన్.నాగరాజు, సీనియర్ జర్నలిస్ట్**



అక్షర విజేత మంగళగిరి: రాష్ట్రంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ అన్న గారికి అభినందనలు. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి విషయంలో మీరు ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నా ఆమోదయోగ్యమే. మీ కృషికి మా వంతు సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయి. ఇకపోతే క్షేత్ర స్థాయిలో నియోజకవర్గంలోని పలువురు ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పనితీరులో నిర్లక్ష్యం కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎంతో మంది ప్రజలు తమ సమస్యలను ప్రజా దర్బార్ కార్యక్రమంలో మీ దృష్టికి తీసుకు వస్తున్నా.... మరెందరో తమ సమస్యలను మీ దృష్టికి తీసుకురాలేక పోతున్నారు.

ప్రధానంగా మంగళగిరి నియోజకవర్గంలో శాంతి భద్రతల విషయంలో పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. రాజధాని ప్రాంతంలో గత వైకాపా పాలన హయాం నుంచి ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలోనూ వందల కోట్ల విలువైన మట్టిని అక్రమార్కులు రాత్రి వేళ తవ్వుకుని తరలించి సొమ్ము చేసుకున్నా... మైనింగ్ శాఖ అధికారులు కనీసం ఇటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. ఇక పోలీసులు మాత్రం మొక్కుబడిగా కేసులు నమోదు చేసి చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఈ విషయంలో నియోజకవర్గ పరిధిలో గతంలో విధులు నిర్వర్తించిన, ప్రస్తుతం విధులు నిర్వహిస్తోన్న పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది పై సైతం సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక నియోజకవర్గ పరిధిలో పోలీస్ స్టేషన్ లను సైతం వీలైనంత త్వరలో అప్ గ్రేడ్ చేసి అందుకు తగిన విధంగా సిబ్బందిని నియమించి శాంతి భద్రతల పరిరక్షణ కు తగు చర్యలు తీసుకోగలరు.నగరంలోని కార్పోరేషన్ కార్యాలయంతో పాటు వివిధ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తోన్న కొందరు అధికారులు సైతం సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. కావున తమరు మా యందు దయవుంచి నియోజకవర్గంలో ప్రభుత్వ శాఖల అధికారుల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరుకుంటున్నాను.

# ఏపీవీజేయూ గౌరవాధ్యక్షునిగా శిరందాసు నాగార్జున



అక్షర విజేత మంగళగిరి: ఏపీ వెటరన్ జర్నలిస్టుల యూనియన్ గౌరవాధ్యక్షులుగా గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ శిరందాసు నాగార్జున రావుని ఎంపిక చేసినట్లు యూనియన్ అధ్యక్షుడు డాక్టర్ టి. జనార్దన్, ప్రధాన కార్యదర్శి జి. చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ సిద్ధార్ధ నగర్‌లో సోమవారం జరిగిన వెటరన్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్రస్థాయి కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వారు వివరించారు. యూనియన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను మన యూనియన్ ఉపాధ్యక్షులు వెంకటరత్నం సారధ్యంలో ఈనెల 30లోగా పూర్తి చేయాలని రాష్ట్ర కార్యవర్గం తీర్మానించింది. ఈ ప్రక్రియలో ఆయనకు అందరూ సహకరించాలని కమిటీ నిర్ణయించింది. యూనియన్ కార్యవర్గంలోకి గౌరవ అధ్యక్షులుగా శిరందాసు నాగార్జున రావు (మంగళగిరి) సహాయ కార్యదర్శులుగా పి.భుజంగ రావు (ధర్మవరం) ఆర్.రాజశేఖర్ (విజయవాడ)లను తీసుకోవాలని కమిటీ నిర్ణయించింది. జర్నలిస్టులుగా 20 ఏళ్లు పూర్తి అయి, తగిన ఆధారాలు కలిగి ఉండి, 58 ఏళ్లు నిండిన వారు, తాజాగా అక్రిడిటేషన్ కలిగినవారిని సభ్యులుగా చేర్చుకోవాలని నిర్ణయించారు. సభ్యత్వ రుసుము రూ.500గా, ప్రతి ఏడాది రెన్యూవల్ కోసం రూ.100 చెల్లించాలని నిర్ణయించారు. యూనియన్‌లో 221 మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారు. అయితే, వారిలో 130 మంది మాత్రమే సభ్యత్వ రుసుం చెల్లించారు. మిగతా 91 మంది ఈనెల 15లోగా సభ్యత్వ రుసుంతో పాటు, దరఖాస్తును విజయవాడలోని మన కోశాధికారి రామారావు(7286964554)కి పంపాలని తెలిపారు. లేనిచో జాబితా నుండి పేర్లు తొలగించాలని కార్యవర్గం నిర్ణయించింది. మన సభ్యుల ప్రవర్తన గౌరవప్రదంగా హుందాగా ఉండాలని, అలా లేని పక్షంలో, ఎవరిపైనైనా ఫిర్యాదులు అందితే, వారిపై క్రమశిక్షణా చర్యలకు సిఫార్సు చేసేందుకు ముగ్గురితో కమిటీ ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సభ్యులుగాఎంవీ.రామారావు(విజయవాడ),హెచ్.ఆజాద్(అనంతపురం), వేగి రామ.చంద్రరావు(విశాఖపట్నం)లుగా ఉంటారు.58 ఏళ్ళ నిండి, వెటరన్ జర్నలిస్టులుగా అక్రిడిటేషన్ కలిగిన వారు కొత్త సభ్యులుగా చేరమని కమిటీ పిలుపు ఇచ్చింది.

**జాతీయ పెన్షన్ విధానం కోసం త్రివేంద్రం మహాసభ తీర్మానం**



ఆగస్టు 19 నుండి 21 వరకు సీనియర్ జర్నలిస్ట్ ఫోరం కేరళ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ మహాసభల్లో సీనియర్ జర్నలిస్టులకు కేంద్ర ప్రభుత్వం జాతీయ పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ తీర్మానించినట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ టి. జనార్దన్, ఉపాధ్యక్షులు ఎస్. అజాద్, కోశాధికారి ఎం.వి. రామారావు, సంయుక్త కార్యదర్శి పి. భుజంగ రావులు తెలిపారు. విజయవాడ ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. 21 రాష్ట్రాల నుండి 250 మంది సీనియర్ జర్నలిస్టులు ప్రథమ జాతీయ మహాసభకు విచ్చేశారని, ప్రారంభ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, ముగింపు సమావేశానికి ప్రతిపక్ష నేత సతీషన్, గోవా మాజీ గవర్నర్ పిళ్ళై హాజరై మహాసభ విజయాన్ని కాంక్షించారని చెప్పారు. దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాలలో వెటరన్స్ కు పెన్షన్ అందిస్తున్న నేపథ్యంలో, దేశవ్యాప్తంగా నెలకు రు.20,000తో జాతీయ పెన్షన్ విధానం ఉండాలని మహాసభ తీర్మానించినట్లు తెలిపారు. రైల్వే పాసులను పునరుద్ధరించాలని మహాసభ డిమాండ్ చేసిందన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ ను రు.5 లక్షలకు పెంచాలని కోరారు.మధ్యప్రదేశ్ తరహాలో వెటరన్స్ కు పర్మినెంట్ అక్రిడిటేషన్ సౌకర్యం కల్పించాలన్నారు. కర్ణాటక తరహాలో అన్ని బస్సుల్లో (ఎసితోసహా) ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. కేరళ మహా సభలో రాష్ట్రం నుంచి ఎంవీ రామారావు, హెచ్.ఆజాద్, ఎం.నరేంద్ర రెడ్డి, శిరందాసు నాగార్జున రావులను జాతీయ సమితి సభ్యులుగా, డాక్టర్ టి.జనార్దన్ ను జాతీయ ఉపాధ్యక్షులుగా ఎన్నిక చేసినట్లు తెలిపారు.విలేకరుల సమావేశం ముగిసిన అనంతరం, కమిటీ సభ్యులు రాష్ట్ర సమాచార పౌర సంబంధ శాఖ సంచాలకులు హిమాన్ష్ శుక్లను, అడిషనల్ డైరెక్టర్ఎల్.స్వర్ణలతలను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో ఏ.పి. వెటరన్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ టి.జనార్దన్, గౌరవ అధ్యక్షులు శిరందాసు నాగార్జున రావు, ఉపాధ్యక్షులు ఎస్.అజాద్, ఎం. నరేంద్ర రెడ్డి, కోశాధికారి ఎం.వి.రామారావు, సంయుక్త కార్యదర్శి పి.భుజంగ రావు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నాడు సేవా కార్యక్రమాలు

**పుస్తకాలే కాదు స్కూళ్లలో మొక్కలు పంచుతాం జొన్న రాజేష్**



అక్షర విజేత ఉండవల్లి : పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఉండవల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో ఉదయం 11 గంటలకు 300 మంది విద్యార్థులకు మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు సూచనల మీర జనసేన నియోజకవర్గ నాయకులు జొన్న రాజేష్ ఆధ్వర్యంలో ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దాసరి కృష్ణ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, జనసేన రాష్ట్ర ఐటీ విభాగం కోఆర్డినేటర్ చవ్వాకుల కోటేష్ బాబు, జనసేన ఉండవల్లి గ్రామ అధ్యక్షులు రాజా రమేష్, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు నరేంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా పల్లెటూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు జొన్న రాజేష్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు పిల్లలు అంటే చాలా ఇష్టమనిమధ్యాహ్నం ఆహార పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టిన ఘనత ఆయనదేనని అన్నారు. ఉచిత పుస్తకాలతో పాటు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుకూలంగా ప్రతి స్టూడెంట్ మొక్కల్లో తన స్నేహితుడిని వెతుక్కోవాలని అలా ప్రతి విద్యార్థి నుంచి స్నేహితుడు రూపంలో ఒక్కొక్క మొక్కను ప్రతి విద్యార్థికి.అందజేస్తామని.స్నేహితుడు రూపంలో ఉన్న మొక్కను అపురూపంగా చూసుకున్న విద్యార్థులకు సంవత్సరకాలం తర్వాత ప్రత్యేక బహుమతులను సైతం అందజేస్తామని పేర్కొన్నారు.కూటమి నేతలతో పాటువిద్యార్థులు సైతం హ్యాపీ బర్త్డే టూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని10 నినాదాలు చేశారు.ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి చముండేశ్వరి దేవి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీధర్, జనసేన పార్టీ ఉండవల్లి ఉపాధ్యక్షులు నక్కా రాజేష్, గ్రామ ప్రధాన కార్యదర్శి బాబా శంకర్,మండల ఉపాధ్యక్షులు తంబీ, జనసేన నాయకులు దాసరి మల్లేశ్వరరావు, గాజులసాయి తేజ, సామల శశి, గని, తెలుగుదేశం నాయకులు బసివి రెడ్డి,లగుడు మౌనిక,భార్గవ్, సనక బుజ్జి బాబు, లీలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కెఎల్ యులో మరో సాఫ్ట్ వేర్ కంపెనీ ప్రారంభం

**జునిపర్ ఎఐ-డ్రివెన్ క్యాంపస్ - సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ప్రారంభించిన జునిపర్ అకాడమీ గ్లోబల్ హెడ్ అర్చన యాదవ్.**



అక్షర విజేత వడ్డేశ్వరం : కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో నెట్‌వర్కింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి రాబోయే తరానికి చెందిన సాంకేతికతలలో నైపుణ్య అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుందని జునిపర్ అకాడమీ గ్లోబల్ హెడ్ అర్చన యాదవ్ మంగళవారం నాడు తెలిపారు. కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో జునిపర్ ఎఐ-డ్రివెన్ క్యాంపస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను మంగళవారం నాడు లాంచనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి అర్చన యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎడ్యుస్కిల్స్ సిఇఒ శుభజీత్ జగదేవ్ ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరయ్యారు. కెఎల్ వర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె. రాజశేఖరరావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం విశ్వవిద్యాలయ నైపుణ్య అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా అర్చన యాదవ్ మాట్లాడుతూ, డిజిటల్ భవిష్యత్తును రూపొందించడంలో ఎఐ ఆధారిత నెట్‌వర్కింగ్ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ప్రతిభను పెంపొందించడంలో విద్యా-పరిశ్రమ భాగస్వామ్యాల కీలక పాత్రను శుభజీత్ జగదేవ్ నొక్కిచెప్పారు. ప్రో వైస్ చాన్సులర్ డాక్టర్ రాజశేఖరరావు మాట్లాడుతూ ఇది పరిశ్రమ ఆధారిత జ్ఞానం, ప్రపంచ-ప్రామాణిక శిక్షణా కార్యక్రమాలతో విద్యార్థులు, అధ్యాపకులను సాధికారపరచడంలో కెఎల్ విశ్వవిద్యాలయం యొక్క నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ఒక ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కూడా నిర్వహించారు. అందులో 60 మందికి పైగా ఫ్యాకల్టీ సభ్యులు నెట్‌వర్కింగ్, ఎఐ , సైబర్ సెక్యూరిటీలో ఇంటెన్సివ్ శిక్షణ పొందుతున్నారని పేర్కొన్నారు. అధ్యాపకులు విద్యార్థులకు అత్యాధునిక జ్ఞానాన్ని బదిలీ చేయడమే ఈ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ లక్ష్యమని తెలిపారు. తద్వారా వారిని డిజిటల్ టెక్నాలజీలలో పరిశ్రమకు సిద్ధంగా ఉన్న కెరీర్‌లకు సిద్ధం చేయడంతో పాటు కెఎల్ విశ్వవిద్యాలయం యొక్క పరిశ్రమ సహకారాలు, అధునాతన సాంకేతికతలు, విద్యా నైపుణ్యాన్ని ఏకీకృతం చేయడంలో మార్గదర్శకత్వంలో తన స్థానాన్ని కెఎల్ వర్సిటీ పునరుద్ఘాటించినట్లయిందని ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా సమర్థవంతమైన శ్రామిక శక్తిని సృష్టించాలనే వర్సిటీ దూర దృష్టిని మరింతగా పెంచుకుందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ ఎ. శ్రీనాథ్ వివరించారు. అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలలో నైపుణ్యం, పరిశోధనలో ముందంజలో ఉండాలనే కెఎల్ విశ్వవిద్యాలయం యొక్క లక్ష్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జిపిఎస్.వర్మ, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు తదితరులు హాజరయ్యారు.

# ప్రతిపక్షమైనా.. అధికారపక్షమైనా..

**ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పవన్ కళ్యాణ్ తపన**

**జనసేన పార్టీ నాయకులు మంగళగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ గంజి చిరంజీవి**

**జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు**



అక్షర విజేత మంగళగిరి: ప్రతిపక్షమైనా, అధికారపక్షమైనా ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిరంతరం పరి తపిస్తుంటారని, మంగళగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు రంజి చిరంజీవి అన్నారు. పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం గంజి చిరంజీవి ఆధ్వర్యంలో మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన జనవాణి కార్యక్రమం శిబిరంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఏపీఎంఎస్ఐడిసి చైర్మన్ చిలపల్లి శ్రీనివాసరావుతో కలిసి గంజి చిరంజీవి కేక్ కట్ చేశారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. గంజి చిరంజీవి మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అవినీతి రహిత సమాజ స్థాపన కోసం గిరిజనుల జీవన విధానంలో మార్పులు తెచ్చేందుకు పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, అమరావతి, పోలవరం నిర్మాణం పూర్తి చేయాలనే ఆశయంతో పవన్ కళ్యాణ్ శ్రమిస్తున్నారని కొనియాడారు. ఆయన మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు కంకణాల శంకర్, మహిళా విభాగం నాయకురాలు బడే కోమలి తదితరులు పాల్గొన్నారు.

**అమ్మ ఆశ్రమంలో అన్నదానం**

పవన్ కళ్యాణ్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని, గంజి చిరంజీవి ఆధ్వర్యంలో నవలూరులోని అమ్మ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత బిస్కెట్లు, పండ్లు, కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు. గణపతి నగర్ లోని ఇందిరా నగర్ అర్బన్ ఆరోగ్య కేంద్రంలో 25 మంది రోగులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో కంకణాల శంకర్, బడే కోమలి, వీరిశెట్టి శ్రీనివాసరావు, వీరిశెట్టి శివజ్యోతి, బొల్లు నానాజీ, నంద్యాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేనాని జన్మదిన వేడుకలు





అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం): రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను తాడేపల్లి గూడెం నియోజకవర్గంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను వాడవాడలా పండుగ వాతావరణం లో నిర్వహించడం హర్షనీయమన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ తాడేపల్లిగూడెం గ్రామ దేవత బలుసులమ్మ తల్లి ఆలయంలో నవ చండీయాగం ప్రత్యేక హెూమాలు పూజలు నిర్వహించారు. జోల పాలెం లో శ్రీదేవి పుంతలో కామిరెడ్డి వీరేంద్ర ఆధ్వర్యంలో 1000 మందికి అన్నదానం చేసి మొక్కలు, జనసేన టీ షర్టు పంపిణీ చేశారు. నిస్వార్ధమైన కల్మషం లేని రాజకీయాలను ప్రజలకు అందించాలన్న పవన్ కళ్యాణ్ ఆశయాలను జనసైనికులు ఎల్లవేళలా ఆచరిస్తారు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ మెచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. కార్యక్రమంలో మారిశెట్టి పవన్ బాలాజీ, నాగ రమ్య కాంత్, వర్తనపల్లి కాశి, చాపల రమేష్, తోటరాజ, పుల్ల బాబి, అడపా ప్రసాద్, సజ్జ సుబ్బు, ముత్యాల ఆంజనేయులు, పాలూరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# పెందుర్తి లో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



అక్షర విజేత పెందుర్తి: జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు,ఉదయం 10 గంటల నుండి పెందుర్తి నియోజకవర్గం జీవీఎంసీ 95 వ వార్డు సుజాతనగర్ దాట్ల కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు,అదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు, పెందుర్తి మండలం రైతు బజార్ సమీపంలో రైతులకు సన్మాన కార్యక్రమం మరియు భవన నిర్మాణ కార్మికులకు ఏర్పాటుచేసిన అల్పాహార విందు కార్యక్రమంలో పాల్గొన్నారు,అనంతరం పెందుర్తి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రోగులకు పండ్లు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

# మరుపురాని మహానేతకు ఘన నివాళి...

**పక్షవాతంతో ఇబ్బంది పడుతున్న వారికి ఆర్థిక సాయం అందజేత.**

**వైసీపీ కార్యకర్తలకు పార్టీ అన్ని వేళల భరోసానిస్తుంది.**

**వైసీపీ మండల కన్వీనర్ బిజి వేముల పిచ్చిరెడ్డి**



అక్షరవిజేత,అనంతసాగరం/నెల్లూరు బ్యూరో : అనంతసాగరం మండల పరిధిలోని బొమ్మ వరం పంచాయతీ నందు మండల వైసీపీ కన్వీనర్ బిజి వేముల పిచ్చిరెడ్డి,అక్కల రెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి రెండు తెలుగు రాష్ట్రాల ముద్దుబిడ్డ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం అప్పట్లో అమలు చేసిన పలు సంక్షేమ పథకాలపై నెమరు వేసుకోవడం జరిగింది అదేవిధంగా పక్షవాతం వ్యాధితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితుడు అక్కల రెడ్డి నారాయణరెడ్డి కి ఆర్థిక సాయం అందించి వైసిపి కార్యకర్తలకు అన్నివేళ అందుబాటులో ఉంటూ భరోసాను ఇస్తుందని మరోసారి నిరూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలోబిజివేముల పిచ్చి రెడ్డి మండల వైసీపీ కన్వీనర్, అక్కలరెడ్డి భాస్కర్ రెడ్డి, నరసింహ రెడ్డి,సర్పంచ్ లక్ష్మి దేవి, శ్రీనివాసులు రెడ్డి, వెంగళరెడ్డి, రాము, రమణారెడ్డి, వెంకటేష్, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీలుగుమిల్లి మండల కేంద్రంలో అన్న క్యాంటీన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



అక్షర విజేత జీలుగుమిల్లి : జీలుగుమిల్లి మండల కేంద్రంలో పేద ప్రజల కోసం ప్రభుత్వం చేపట్టిన అన్న క్యాంటీన్ నిర్మాణానికి పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ %–% "పేద ప్రజలు ఆకలితో ఉండకుండా, తక్కువ ధరకే శుభ్రమైన ఆహారం అందించడమే అన్న క్యాంటీన్ లక్ష్యం. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన భోజనం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ మండల కేంద్రంలో క్యాంటీన్ ఏర్పడటం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల అధ్యక్షులు పసుపులేటి రాము, టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, జనసేన సీనియర్ నాయకులు చిర్రి శ్రీనివాస్, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ని కాదు ఓట్ చోర్ బీజేపీని ప్రజలు తరిమి కొడతారు : ప్రియాంక దండి



అక్షర విజేత విశాఖ బ్యూరో::బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి వి ఏన్ మాధవ్ రాజమహేంద్రవరం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ఈ దేశాన్ని నాశనం చేసిందని, దేశం నుండి కాంగ్రెస్ ను తరిమి కొట్టాలని ఆయన చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి కండించారు,ఆమె మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఆర్ ఎస్ ఎస్ పాల్గొనలేదని,ఆర్ ఎస్ ఎస్ బ్రిటిష్ ప్రభుత్వానికి సహకరించి దేశ ద్రోహులుగా మిగిలిపోయారని, ప్రాణాలకు తెగించి పోరాడింది కాంగ్రెస్ నాయకులని ఆమె అన్నారు, దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత బీజేపీ వచ్చిందని, ఈ దేశం కోసం స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నది కాంగ్రెస్ పార్టీ, స్వాతంత్రం వచ్చిన తరువాత పునర్నిర్మాణం చేసింది కాంగ్రెస్ పార్టీ అని, విద్యాసంస్థలు,ఆసుపత్రులు, ఐటీ, భారీ పరిశ్రమలు, ఇరిగేషన్ ప్రాజెక్టలు కట్టింది కాంగ్రెస్ అని, కాంగ్రెస్ చరిత్ర ఈ దేశ ప్రజలకు తెలుసని, కాంగ్రెస్ ని కాదు, త్వరలో దేశ ప్రజలు ఓట్ చోర్ బీజేపీని తరిమి తరిమి కొడతారని, కాంగ్రెస్ గురించి మాట్లాడే ముందు బీజేపీ పరిస్థితి ఏంటో ముందు తెలుసుకోండి అని ప్రియాంక హెచ్చరించారు.

## కొలిమేరుగ్రామం నుండి వైఎస్ఆర్సిపి నేతలు

**యనమల సమక్షంలో పలువురు టిడిపిలో చేరిక..**



అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలంలో వైకాపాకు వరస దెబ్బలు తగులుతున్నాయి.వైసీపీపై ఆశలుడిగిన ఆపార్టీ గ్రామస్థాయి నాయకులు తెలుగుదేశం పార్టీలోకి వలసల పరంపర కొనసాగిస్తున్నారు.తాజాగా కొలిమేరులో కూడ వైసీపీ చాపచుట్టేసినట్టే కనబడుతుంది. ఇవాళ తేటగుంట క్యాంప్ కార్యాలయంలో కొలిమేరు గ్రామానికి చెందిన రెండు వందలకు పైగా వైసీపీ శ్రేణులు యనమల సమక్షంలో టీడీపీలో చేరారు.వీరికి పార్టీ కండువాలు వేసి టీడీపీలోకి ఆహ్వానించారు.ఈసందర్భంగా యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాని కష్టపడే వారికి తగిన గుర్తింపు ఇస్తామన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్, ఇనుగంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు ఇవాళ టీడీపీలో చేరిన వారిలో రాచపోతుల గంగాధర్,పెంటపాటి గణేష్,పందుల గంగా, లక్కాకుల దొరబాబు,మఠం రమణ,ఉండా సాయి, గంగిరెడ్డి వీరబాబు,కూనిశెట్టి ప్రసాద్,కూనిశెట్టి రాము,కూనిశెట్టి నాగేశ్వరరావు,దొండా గణపతి,కూనిశెట్టి నగేష్,గోనెల లచ్చారావు కూనిశెట్టి పద్మారావు సిగిరెడ్డి దొరబాబు,కీర్తి బాబ్జీ,గోనెల నాగేశ్వరరావు,దడాల అప్పారావు,గోగాడ నాగభూషణం, తదితరులు ఉన్నారు .

## మోరంపూడి గ్రామంలో ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి:



అక్షర విజేత దుగ్గిరాల: నియోజకవర్గం దుగ్గిరాల మండలం మొరంపూడి గ్రామంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైసిపి నాయకులు, ముందుగా మొరంపూడి పంచాయతీ కార్యాలయం సెంటర్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామంలోని ప్రజలకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా ఇన్చార్జి వేమారెడ్డి మాట్లాడుతూ.నీ పాద ముద్ర ప్రజల హృదయంలో నిద్ర చేసినది.జోహార్ వైస్సార్ రాజన్న అని కొనియాడారు. ప్రియతమ నాయకుడు మచ్చలేని మహామనిషి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణించారంటే ఇంకా గ్రామాలలో నమ్మలేకున్నామన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు దుగ్గి మహిధర్,ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్,గ్రామ సర్పంచ్ ఇత్తడి రమేష్,ఎంపీటీసీ కే సురేష్ సెర్చ్, రామకోటి రెడ్డి ,పాముల్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయి గా నిలిచిన నేత డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి

**మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి**



అక్షర విజేత హైదరాబాద్ : దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయి గా నిలిచారని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి. అన్నారు. మంగళవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కాచాపురం సర్పంచ్ వై. జయమ్మ అమ్మ తో కలిసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వై. బాలనాగిరెడ్డి. మాట్లాడుతూ పేదలకు అవసరమైన సంక్షేమ పథకాలతో పాటు అన్నదాతలకు సాగు నీటి ప్రాజెక్టులు మంజూరు చేసి, ప్రతి పేదవాడికి వైద్యం అందించాలనే ఉద్దేశంతో 108,104 ఆరోగ్య శ్రీ విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లతో ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానియుడని కొనియాడారు. కార్యక్రమంలో వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మంత్రాలయం మండలంలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలలో పాల్గొన్న

**వైయస్సార్సీపి మండల అధ్యక్షులు జి భీమ రెడ్డి. ఇంచార్జ్ విశ్వనాథ్ రెడ్డి. సర్పంచ్ తెల్ల బండ భీమయ్య**




అక్షర విజేత మంత్రాలయం : మంత్రాలయం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ వర్ధంతి వేడుకలు రాఘవేంద్ర సర్కిల్లో వైయస్సార్ విగ్రహానికి పూలమాల్లో వేసి నివాళు లర్పించిన వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు జి భీమారెడ్డి వైఎస్ఆర్సిపి మండల ఇంచార్జ్ సివి విశ్వనాథ్ రెడ్డి సర్పంచ్ తెల్లబండ భీమయ్య . అనంతరం జి భీమారెడ్డి మాట్లాడుతూ పేదలకు అవసరమైన సంక్షేమ పథకాలతో అన్నదాతలకు సాగునీటి ప్రాజెక్టులు మంజూరు చేసి ప్రతి పేదవాడికి వైద్యం అందించాలనే ఉద్దేశంతో 108 104 ఇలా మెరుగైన సదుపాయాలు కల్పించిన ఘనత కేవలం వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి అలాగే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ఎంతోమంది విద్యార్థులు జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడనీ కొనియాడారు ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు తదితర గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సవాళ్లున్నా తగ్గేదేలే!

**ఏప్రిల్–జూన్‌లో 7.8% వృద్ధి సాధించాం10**
**సెమీకండక్టర్ ప్రాజెక్టుల్లోకి రూ.1.58 లక్షల కోట్లు**
**సెమీకాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోదీ**
**తొలి దేశీయ తయారీ చిప్ ఆవిష్కరణ**
**మేకిన్ ఇండియా తొలి బిట్ చిప్‌ను ప్రధాని మోదీకి అందజేస్తున్న కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్**



తొలి మైక్రో చిప్ మోదీకి అందజేత

దిల్లీ: త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. భారత్ అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. అందుకు ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో సాధించిన జీడీపీ వృద్ధి గణాంకాలే నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. దిల్లీలోని యశోభూమిలో 'సెమీకాన్ ఇండియా 2025' సదస్సును ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితులు, ఆర్థిక సవాళ్లున్నా తొలి త్రైమాసికంలో మన దేశం 7.8 శాతం వృద్ధి రేటు సాధించింది. ఈ సదస్సులో 50 దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొనడం సంతోషంగా ఉంది. ప్రపంచ దేశాలకు భారత్‌పై నమ్మకం పెరిగింది. సెమీ కండక్టర్ల రంగంలో ప్రపంచ దేశాలు మనతో కలిసి వస్తున్నాయి. మన దేశం త్వరితగతిన సరికొత్త శిఖరాలు అధిరోహిస్తోంది' అని అన్నారు.

### ఎన్ని అడ్డంకులు ఎదురైనా..

అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థిక స్వార్థం వల్ల మనకు ఎన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని తెలిపారు. భారత్‌పై అమెరికా భారీగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో ప్రధాని మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. అంతర్జాతీయంగా అనిశ్చితులు ఉన్నా భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు తరలి రావాలని.. ఇక్కడి నుంచి ప్రపంచం కోసం తయారీ చేపట్టాలని పిలుపునిచ్చారు. భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వంటి పలు మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. వృద్ధి కేవలం ఒక రంగానికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లోనూ కనిపిస్తోందన్నారు. భారత్‌లో తయారైన ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు ప్రపంచ దేశాలన్నీ చెప్పుకొనే రోజు త్వరలోనే వస్తుందని పేర్కొన్నారు.

**సెమీకాన్ ఇండియా–2025 సదస్సులో ప్రసంగిస్తున్న మోదీ**

ఇండియా సెమీకండక్టర్ మిషన్ తదుపరి దశలో 18 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1.58 లక్షల కోట్ల) 10 సెమీకండక్టర్ ప్రాజెక్టులు మన దేశంలో రాబోతున్నాయని మోదీ వెల్లడించారు. డిజైన్ అనుసంధానిత ప్రోత్సాహక(డీఎల్ఐ)పథకం లక్ష కోట్ల డాలర్ల అంతర్జాతీయ చిప్ మార్కెట్‌ను సైతం అందిపుచ్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సెమీకాన్ ఇండియా సదస్సులో కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, జితిన్ ప్రసాద, దిల్లీ సీఎం రేఖా గుప్తా తదితరులు పాల్గొన్నారు. మేకిన్ ఇండియా తొలి మైక్రో చిప్‌ను ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ అందించారు. సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థను పెంపొందించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు తీసుకుంటోందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

## ఏపీలో పోర్టుల పండగ.. ప్రతి 50 కిలోమీటర్లకు ఒకటి నిర్మాణం..

# సీఎం చంద్రబాబు కీలక ప్రకటన..




ఏపీ.. అభివృద్ధిలో సౌత్ లోనే నెంబర్ 1 అవుతుందన్నారు సీఎం చంద్రబాబు. ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సదస్సుకు హాజరైన సీఎం చంద్రబాబు ప్రతి 50 కిలోమీటర్లకు ఓ పోర్టు ఉండేలా చర్యలు తీసుకోబోతున్నట్లు ప్రకటించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ సహా అనేక అంశాల్లో ఏపీకి ఉన్న అనుకూలతలను పారిశ్రామికవేత్తలకు వివరించారు. అంతకుముందు సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఆర్డీఏ తీసుకున్న కొన్ని కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేశారు. మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్ సందర్భంగా రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ హబ్ గా మారుస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. రాబోయే రోజుల్లో రోడ్లు, రైళ్లు, సముద్ర రవాణ పెరుగుతుందని చంద్రబాబు చెప్పారు. అలాగే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెంచేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇక అమరావతికే తలమానికంగా నిలిచే క్వాంటం కంప్యూటింగ్ గురించి కూడా మాట్లాడారు. ఏఐ క్వాంటం వ్యాలీ పరిధి పెరుగుతుందని గుర్తు చేశారు. విశాఖ నోవాటెల్ లో ఏర్పాటైన ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్ లో పాల్గొన్న సీఎం చంద్రబాబు ఏపీకి ఉన్న అనుకూలతలను వివరించారు. సుదీర్ఘమైన తీర ప్రాంతం, రైలు కనెక్టివిటీ విషయంలో ఏపీకి అడ్వాంటేజ్ ను పారిశ్రామికవేత్తలకు గుర్తు చేశారు చంద్రబాబు. ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు ఉండేలా పనులు చేయబోతున్నట్లు వెల్లడించారు. అలాగే ఎయిర్ కార్గో వసతులు పెంచాలని సభకు హాజరైన లాజిస్టిక్ కంపెనీల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ సమ్మిట్ లోనే ఎయిర్ కార్గో ఫోరం ఇండియా లోగోను చంద్రబాబు ఆవిష్కరించారు.

# చనిపోయిన నా తల్లినీ రాజకీయాల్లోకి లాగారు

**ఆర్జేడీ, కాంగ్రెస్‌లను నేను క్షమించినా బిహార్ ప్రజలు క్షమించరుప్రధాని మోదీ వ్యాఖ్యలు**



పట్నా: చనిపోయిన తన తల్లినీ ప్రతిపక్ష నేతలు రాజకీయాల్లోకి లాగారని, ఇది తనను ఎంతో బాధించిందని ప్రధాని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. తన తల్లిని దూషించిన కాంగ్రెస్, ఆర్జేడీలను తాను క్షమించినా.. బిహార్ ప్రజలు ఎప్పటికీ క్షమించబోరని స్పష్టం చేశారు. బిహార్‌లోని స్వయం సహాయక సంఘ మహిళల కోసం ఏర్పాటు చేసిన సహకార సంఘాన్ని మంగళవారం ఆయన దిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా హాజరైన 20 లక్షల మందిని ఉద్దేశించి ప్రసంగించారు. ఇటీవల ఇండియా కూటమి ఆధ్వర్యంలో దర్భంగాలో జరిగిన కార్యక్రమంలో తన తల్లిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై ఆయన తొలిసారిగా.. స్పందించారు. 'మాత జానకీ దేవి నడయాడిన నేల బిహార్. ఈ రాష్ట్రం ఎల్లప్పుడూ మహిళలను గౌరవించింది. ఈ గడ్డపైనే ఛాత్ పూజను ఘనంగా నిర్వహిస్తారు. అదే నేలపై ఆర్జేడీ, కాంగ్రెస్ వేదికగా నా తల్లిని అవమానించారు. ఇది బిహార్‌లోని తల్లులకు, కుమార్తెలకు జరిగిన అవమానం. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతల్ని రాష్ట్ర ప్రజలెన్నటికీ క్షమించబోరు. అవమానానికి గురైన తల్లి బిడ్డగా నా బాధను మీతో పంచుకుంటున్నా. నా తల్లిని అవమానించడమంటే మదర్ ఇండియాను అవమానించడమే. అటువంటి వారిని శిక్షించాల్సిందే. ఈ విషయంలో ఆర్జేడీ, కాంగ్రెస్‌లను బిహార్ ప్రజలు నిలదీయాలి. తల్లిని అవమానించిన వారిని క్షమించబోమని ఊరూవాడా నినదించండి' అని మోదీ పిలుపునిచ్చారు.

### వారంతా గోల్డెన్ స్పూన్‌తో పుట్టారు

రాజ కుటుంబాల్లో పుట్టిన యువరాజులు పేద తల్లి బాధలు, ఆమె కుమారుడు చేసే పోరాటాలను అర్థం చేసుకోలేరని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్, ఆర్జేడీ నేత తేజస్విలను ఉద్దేశించి మోదీ వ్యాఖ్యానించారు. వారంతా గోల్డెన్ స్పూన్‌తో పుట్టారని, బిహార్‌లో అధికారం తమ కుటుంబాలకే దక్కాలనే స్వార్థంతో ఉన్నారని ఆరోపించారు.

## శరణాలయం బాల బాలికల సంతోషం...



అక్షర విజేత మంగళగిరి: ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ మైదానంలో మంగళవారం 22వ బ్యాచ్ కి చెందిన 35 జాగిలాలు వాటి హ్యాండ్లర్ల తో కూడిన పాసింగ్ అవుట్ పరేడ్ కు చినకాకాని షైన్ ఆనంద శరణాలయం బాలబాలికలు హాజరై జాగిలాలు చేసే విన్యాసాలు తిలకించే అవకాశాన్ని పోలీసు ఉన్నతాధికారులు కల్పించారు. మైదానంలో జాగిలాలు చేసిన విన్యాసాలు, పేలుడు పదార్థాలను గుర్తించే ప్రదర్శన, నేరస్తులను అదుపులోకి తీసుకునే విధానాలు పిల్లలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యఅతిథిగా హాజరైన హొంమంత్రి తో పిల్లలు ఫోటో దిగి మంత్రికి శరణాలయం మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా శరణాలయం పిల్లలు, జాగిలాలు చేసే విన్యాసాలు తిలకించే అవకాశం కల్పించిన పోలీసు ఉన్నతాధికారులకు షైన్ ఫౌండేషన్ ఛైర్మన్ డిజి నాయక్, శరణాలయం నిర్వాహకురాలు సంధ్యారాణి ధన్యవాదాలు తెలిపారు.

## జాతీయ స్థాయిలో సత్తా చాటిన ఎమ్మిగనూరు వీరుడు మహమ్మద్ వలి

**జిల్లా కలెక్టర్ రంజిత్ బాష, మల్లెల ఆల్ఫ్రెడ్ రాజ్ లచే ప్రశంసలందుకున్న ఎస్.ఎన్.ఎస్.స్కూల్ విద్యార్థి**



అక్షర విజేత ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు : పట్టణానికి చెందిన ఎస్.ఎన్.ఎస్.జిల్లా పరిషత్ హైస్కూల్ కు చెందిన పదవ తరగతి విద్యార్థి మహమ్మద్ వలి పవర్ లిఫ్టింగ్ పోటీలో జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో పాల్గొని సత్తాచాటాడు. జార?ండ్ రాష్ట్రంలోని జంషెడ్పూర్ లో ఇటీవల జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ 72 కేజీల పోటీలో తెలుగోడిగా ద్వితీయ స్థానాన్ని సాధించి సత్తాచాటి మెరిసాడు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రంజిత్ బాష, క్రీడా అధికారులు, పట్టణానికి చెందిన ఆల్ ఇండియ క్రిస్టియన్ మైనారిటీస్ సెక్రటరీ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజ్ తో పాటు తోటి ఉపాధ్యాయులు, స్థానిక ప్రముఖులు అభినందించారు. విజయానికి కారకులైన పియిటి వెంకటేష్, సృజన కుమారి, బసవరాజు లను ప్రత్యేకంగా కొనియాడారు. కార్యక్రమంలో హెచ్ఎం శోభారాణి,ఇంచార్జ్ మహబూబ్బాషా,తిమ్మప్ప,కరేకృష్ణ,భీమేష్,లోకేష్,మాదన్న,సత్యనారాయణ,స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట నియోజకవర్గంలో వైయస్సార్ 16 వ వర్ధంతి వేడుకలు



అక్షర విజేత చిలకలూరిపేట : చిలకలూరిపేట నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మాజీమంత్రి విడదల రజనీ,నాయకులు కార్యకర్తలతో కలిసి క్యాంప్ కార్యాలయంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పలు వార్డులలో వైయస్ విగ్రహాలకి పూలమాలలు వేశారు.అభిమానులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్ని విడుదల రజిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం లేని మనిషి.వైయస్సార్ భౌతికంగా ప్రజల మధ్య లేకున్నా వారి హృదయాల్లో సజీవంగా ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడితే గుర్తొచ్చే ఏకైక నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి.108 ద్వారా లక్షల ప్రాణాలను కాపాడారు.తండ్రి మరణం అనంతరం ఆయన ఆశయాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి 5 ఏళ్ల పాటు సుపరిపాలన అందించారు.రాష్ట్ర ప్రజలు చంద్రబాబు మోసానికి మరోసారి బలయ్యారు.కూటమి ప్రభుత్వానికి ఎందుకు ఓట్లు వేసి అధికారంలోకి తెచ్చుకున్నామని ప్రజలు బాధపడుతున్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా జననేత జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారు.

